


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

MONDAY 28TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 193 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం సెప్టెంబర్ 28, 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :193 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్యారడైజ్‌పై కేటీఆర్ ప్రశంసలు

- నాని, ప్రియదర్శి నటనకు అభినందనలు
- సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన కేటీఆర్
- కృతజ్ఞతలు తెలిపిన ప్రియదర్శి
- ఆసక్తికరంగా మారిన ఇద్దరి సంభాషణ

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్

నాని ప్రధాన పాత్రలో నటించిన 'ప్యారడైజ్' చిత్రంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశంసలు



వివరాలు 2లో



02లో

# కాంగ్రెస్ బీఎల్ఏలే పార్టీకి మూలస్తంభాలు

- నాగులవంచలో బీఎల్ఏల ఆత్మీయ సమావేశం
- ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపు
- నవంబర్ 19న 'ఇందిరమ్మ ధీమా' ప్రారంభం
- రూ.10 లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ పరిమితి



# ఆర్టీఐ పరిధి నుంచి శాంతిభద్రతల విభాగం మినహాయింపు

- గెజిట్ ఉత్తర్వులు జారీ చేసిన తమిళనాడు ప్రభుత్వం
- గూఢచార, భద్రతా సంస్థగా వర్గీకరణ
- పారదర్శకతపై వ్యక్తమవుతున్న ఆందోళనలు
- రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసిన నిర్ణయం

02లో

## రొమ్ము క్యాన్సర్ అవగాహన ర్యాలీకి శ్రీకారం

- హైదరాబాద్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమం
- ప్రారంభించిన మంత్రి సీతక్క
- ముందస్తు గుర్తింపుతో పూర్తిగా నయం చేసే అవకాశం
- మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్

రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన అవగాహన ర్యాలీని మంత్రి సీతక్క ప్రారంభించారు. మహిళల్లో ఈ వ్యాధిపై అవగాహన పెరగడం, ముందస్తు నిర్ధారణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని ఆమె పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మంత్రి తెలిపారు. అందుకే మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నచూపు చూడకుండా తక్షణమే వైద్య సలహా తీసుకోవడం ఎంతో ముఖ్యమని సీతక్క అన్నారు. సమయానికి చికిత్స ప్రారంభిస్తే వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు కూడా మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్‌పై అపోహలను తొలగించి సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.



## 8 వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కేటీఆర్

- నేతన్నలు, రైతులు, విద్యార్థుల సమస్యలపై సమాధానం కోరిన కేటీఆర్
- హామీల అమలుకు స్పష్టమైన తేదీలు ప్రకటించాలని విజ్ఞప్తి
- సిరిసిల్ల అభివృద్ధిపై ప్రభుత్వం వివరాలు వెల్లడించాలని డిమాండ్



సిరిసిల్ల, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పలు అంశాలపై స్పందించారు. ముఖ్యమంత్రి హోదాలో జిల్లాకు వస్తున్న సందర్భంగా రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజల సమస్యలపై సమాధానాలు చెప్పాలని కోరారు. సిరిసిల్ల అభివృద్ధి, భూముల వివాదాలు, నేత కార్మికుల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, అందులో 2,400 ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని కేటీఆర్ కోరారు. ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబరు, ఎవరి పేరుపై ఎంత భూమి ఉందో ప్రజలకు తెలియజేస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వివరాలు 2లో

## పట్టభద్రులు ఓటరు నమోదులో ముందుండాలి: మంత్రి

- నార్సింగిలో పట్టభద్రుల సమ్మేళనం 2026 కార్యక్రమం
- ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం
- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజాస్వామ్య బలోపేతానికి యువతకు పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్

నార్సింగిలో నిర్వహించిన పట్టభద్రుల సమ్మేళనం 2026 కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించిన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యావంతుల పాత్ర ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. సమాజంలోని విద్యావంతుల ఆలోచనలు, సూచనలు ప్రజా విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అందుకే ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పట్టభద్రుడి బాధ్యత అని స్పష్టం చేశారు.



వివరాలు 2లో

## ఎస్టీయూటీఎస్ 80 వసంతాల వైభవోత్సవం

- నాగోల్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ సంఘం వేడుకలు
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి
- విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్

నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించిన స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్టీయూటీఎస్) 80 వసంతాల వైభవోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సంఘం ఎనిమిది దశాబ్దాల ప్రస్థానాన్ని అభినందించారు.విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.



# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

### తెలంగాణ తొలి ఉద్యమకారుడిగా బాపూజీ సేవలు చిరస్మరణీయం

**మద్నూర్ / సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ తొలి ఉద్యమకారుడిగా ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక తెలంగాణ కోసం తన పదవిని త్యాగం చేసిన తొలి నాయకుల్లో బాపూజీ ఒకరని పేర్కొన్నారు. హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1915 సెప్టెంబర్ 27న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ప్రాంతంలో జన్మించిన బాపూజీ తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం హైదరాబాద్‌లోని తన సొంత భవనాన్ని సైతం త్యాగం చేసి ఉద్యమానికి వేదికగా నిలిపారని గుర్తుచేశారు. చేనేత కార్మికుల సంక్షేమం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన త్యాగధనుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఉస్కాల్‌వార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రచ్చ కుశాల్ కుమార్, ఉపాధ్యక్షులు దేవిదాస్, కోశాధికారులు వెంకటేష్, ఉత్తూర్ శ్రీనివాస్, డాక్టర్ సంగమేశ్వర్, కన్నా లక్ష్మణ్, శంకి శ్రీధర్, దత్తురామ్, రాజేష్, సుదర్శన్, నాగనాథ్, సిద్దురమేశ్వర్, మాణిక్‌తో పాటు పలువురు పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.



# మూడు దశాబ్దాల తర్వాత.. మళ్లీ ఒక్కచోట

### - 198788 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:-**

మూడు దశాబ్దాల విరామం... అయినా చిన్ననాటి స్నేహానికి మాత్రం వయసు అడ్డుకాలేదు. కలిసి చదువుకున్న మిత్రులంతా మళ్లీ ఒక్కచోట చేరడంతో పాత జ్ఞాపకాలు ఒక్కసారిగా సజీవమయ్యాయి. మండలంలోని వంగర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 198788 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు మూడు దశాబ్దాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి స్నేహ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి అల్లరి ఆటపాటలు తరగతి గదిలో జరిగిన సరదా సంఘటనలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఇన్నేళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు తమ ప్రస్తుత పరిస్థితులు కుటుంబ విశేషాలు ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎదుర్కొంటున్న అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. పాఠశాల రోజుల నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ అప్పటి గురువులు అందించిన మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. చిన్ననాటి స్నేహం నుంచి నేటి జీవిత ప్రయాణం వరకు సాగిన అనుభవాలను ఒకరికొకరు చెప్పుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఇన్నేళ్లు గడిచినా తమ మధ్య స్నేహంలో ఎలాంటి మార్పు రాలేదని పాత మిత్రులను మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరడంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. కొంతకాలంగా కలుసుకోని స్నేహితులు ఎదురెదురుగా కనిపించడంతో పలువురి కళ్లలో ఆనందభాష్పాలు కూడా కనిపించాయి. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితానికి బాటలు వేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గురువులకు శాలువాలు కప్పి



సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమ జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు. పాఠశాల విడిచి ఎక్కడెక్కడో స్థిరపడినా తమను ఒక్కతాటిపైకి తీసుకొచ్చింది మాత్రం ఆనాటి స్నేహబంధమేనని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. కాలం మారినా.. దూరాలు పెరిగినా.. చిన్ననాటి స్నేహానికి మాత్రం చెరగని ముద్ర ఉంటుందని ఈ సమ్మేళనం మరోసారి చాటిచెప్పింది. భవిష్యత్తులోనూ తరచూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ తమ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. సిద్ధార్థ పటేల్, బల్లు రమేష్, కే. నలీన్, వై. బాబు, గడిపే రాజు, పి. రమేష్, మాజీ సర్పంచ్ మంచాల వెంకటస్వామి, కే. తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌కోస్గి పాదయాత్రలో జుక్కల్ నాయకులు

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

### జుక్కల్ నియోజకవర్గ ప్రజా సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లిన నాయకులు

**మద్నూర్ / సెప్టెంబర్ 27**

**(అక్షరం న్యూస్ కామారెడ్డి):**

కొడంగల్‌కోస్గి పాదయాత్ర 11వ రోజుకు చేరుకుంది. బీసీ నాయకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్రలో జుక్కల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు గత మూడు రోజులుగా పాల్గొంటున్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాడాలనే లక్ష్యంతో నాయకులు పాదయాత్రలో భాగస్వాములయ్యారు. జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాదవ్ ఈశ్వర్, జుక్కల్ మండల అధ్యక్షుడు కందేరావు, కామారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సబ్బిడి రమేష్, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాహీర్, ఉపాధ్యక్షుడు రాజు తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ ప్రజా సమస్యలను నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఆయనతో చర్చించినట్లు నాయకులు తెలిపారు. త్వరలో పాదయాత్రలో భాగంగా జుక్కల్ నియోజకవర్గానికి వచ్చి ప్రజలను నేరుగా కలుసుకుని, వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటానని, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. జుక్కల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్సీ దృష్టికి



తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల తరఫున పోరాడుతామని జుక్కల్ నాయకులు తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ బీఎల్‌ఏలే పార్టీకి మూలస్తంభాలు: భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

**ఖమ్మం, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ )**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బూత్ లెవెల్ ఏజెంట్లే పార్టీకి నిజమైన మూలస్తంభాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్‌ఏల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. చింతకాని మండలంలోని బీఎల్‌ఏల పనితీరు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తోందని భట్టి ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిలా భావించి పనిచేస్తున్న కార్యకర్తల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చి ప్రజా పాలనకు మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు. మధిర నియోజకవర్గం గత పదేళ్లలో అభివృద్ధి పరంగా వెనుకబడిందని, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేసేందుకు వేగంగా పనులు చేపడుతున్నామని భట్టి తెలిపారు. రాబోయే రెండేళ్లలో పాఠశాలలు, రహదారులు, ఆసుపత్రులు సహా పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజలు గర్వపడే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 1.06 కోట్ల కుటుంబాలకు నెలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాల రుణాల పునరుద్ధరణ, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు.

మొదటిపేజీ తరువాయి

# ఆర్టీఐ పరిధి నుంచి శాంతిభద్రతల విభాగం మినహాయింపు

**చెన్నై, సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్)**

రాష్ట్ర పరిపాలనలో అత్యంత కీలకమైన శాంతిభద్రతల విభాగాన్ని సమాచార హక్కు చట్టం పరిధి నుంచి మినహాయిస్తూ తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గూఢచార, భద్రతా సంస్థల జాబితాలో ఈ విభాగాన్ని చేర్చుతూ ప్రభుత్వం గెజిట్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ శాఖకు సంబంధించిన అనేక అంశాలపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు పొందే అవకాశాలు పరిమితమవుతాయని భావిస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వం మానవ వనరుల నిర్వహణ శాఖ ద్వారా విడుదల చేసిన ఉత్తర్వుల్లో సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 24(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను వినియోగించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ నిబంధన ప్రకారం గూఢచార, భద్రతా కార్యకలాపాలు నిర్వహించే సంస్థలను సమాచార హక్కు చట్టం పరిధి నుంచి మినహాయించే అవకాశం రాష్ట్రాలకు ఉంటుంది. అదే అధికారాన్ని ఉపయోగించి శాంతిభద్రతల విభాగాన్ని ప్రత్యేక జాబితాలో చేర్చినట్లు వెల్లడించింది.

# దుర్గాదేవి ఉత్సవ కమిటీకి నూతన కార్యవర్గం ఎన్నిక

### - వివేకానంద యూత్ అధ్యక్షుడిగా గణబోయిన విజయ్..

### - ప్రధాన కార్యదర్శి సకినాల రమేష్..

### - కోశాధికారి వుడుత శ్రీనాథ్,ఎన్నిక..

**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:-**

మండలంలోని ముల్కనూర్ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కోసం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గణబోయిన విజయ్, ప్రధాన కార్యదర్శిగా సకినాల రమేష్, ఉపాధ్యక్షుడిగా పిల్లల శ్రీధర్, కోశాధికారిగా వుడుత శ్రీనాథ్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గుడికందుల కిషోర్, సుద్దాల రఘును ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా దూలం జగన్, గుడికందుల శ్రీకాంత్, గుడికందుల అఖిల్, కీర్తి లవన్, బైరి రాంబాబు, గుడికందుల శ్రీనివాస్, పోతుగంటి రాకేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా







కృషి చేస్తామని తెలిపారు.

**30 ఏళ్లుగా వినాయక ఉత్సవాలు**

ముల్కనూర్ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను, గత 15 ఏళ్లుగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఏటా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ గ్రామంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతకు వేదికగా నిలుస్తున్నారు. కులమతాలకు అతీతంగా గ్రామంలోని ప్రజలు ఉత్సవాల్లో భాగస్వాములవుతూ పరస్పర సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లునూతన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పట్టభద్రులు ఓటరు నమోదులో ముందుండాలి: మంత్రి

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావచ్చని మంత్రి తెలిపారు. యువత, ఉద్యోగులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి నమోదు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. ప్రతి ఓటు విలువైనదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జి భీమ్ భరత్, నైనా జైస్వాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పట్టభద్రులతో నేరుగా మాట్లాడి ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలను వివరించారు. అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు చెందిన పెద్ద సంఖ్యలో పట్టభద్రులు కార్యక్రమానికి హాజరయ్యారు. విద్య, ఉపాధి, ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించారు.

మొదటిపేజీ తరువాయి

# ప్యారడైజ్‌పై కేటీఆర్ ప్రశంసలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)**

నాని ప్రధాన పాత్రలో నటించిన 'ప్యారడైజ్' చిత్రంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. చిత్ర కథ, నటీనటుల ప్రదర్శన తనను ఆకట్టుకున్నాయని పేర్కొంటూ సామాజిక మాధ్యమ వేదికగా అభినందనలు తెలిపారు. ముఖ్యంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నటుడు నాని, ప్రియదర్శిలను ప్రత్యేకంగా ప్రశంసించారు. చిత్రాన్ని వీక్షించిన అనంతరం కేటీఆర్ తన అభిప్రాయాన్ని పంచుకుంటూ ఆత్మగౌరవ పోరాటం, అణచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు వంటి అంశాలను బలంగా చూపించిన చిత్రంగా అభివర్ణించారు. అవసరమైతే సామాన్య ప్రజలు కూడా అసాధారణ శక్తిగా మారగలరనే సందేశాన్ని సినిమా అందించిందని పేర్కొన్నారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రధాన పాత్రలో నటించిన నాని తన పాత్రలో పూర్తిగా లీనమై నటించారని కేటీఆర్ కొనియాడారు. కథను ప్రేక్షకుల హృదయాలకు చేరవేయడంలో నటీనటుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. చిత్ర బృందం మొత్తం విజయానికి అర్హులని అభిప్రాయపడ్డారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై నటుడు ప్రియదర్శి స్పందించారు. తన సినీ ప్రయాణంలో ప్రారంభ దశ నుంచి ఇప్పటి వరకు తన సినిమాలపై కేటీఆర్ చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపుతున్న ప్రేమ, ప్రోత్సాహం మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రియదర్శి 'శంకరన్న' పాత్రను పోషించారు. ఈ పాత్రలో ఆయన నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పాత్ర రూపకల్పన, సంభాషణలు, హావభావాలు సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీశాయి.

మొదటిపేజీ తరువాయి

# 8 వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కేటీఆర్

**సిరిసిల్ల, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పలు అంశాలపై స్పందించారు. ముఖ్యమంత్రి హోదాలో జిల్లాకు వస్తున్న సందర్భంగా రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజల సమస్యలపై సమాధానాలు చెప్పాలని కోరారు. సిరిసిల్ల అభివృద్ధి, భూముల వివాదాలు, నేత కార్మికుల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, అందులో 2,400 ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని కేటీఆర్ కోరారు. ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబరు, ఎవరి పేరుపై ఎంత భూమి ఉందో ప్రజలకు తెలియజేస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణల్లో నిజం ఉంటే ఆధారాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని, లేకపోతే సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ అన్నారు.

# రైతు కుటుంబం నుంచి ఐఐటీ వరకు
# డాక్టర్ మర్రిపల్లి రాజుకు పీహెచ్‌డీ డాక్టరేట్

హనుమకొండ, ధర్మసాగర్, సెప్టెంబర్ 27, అక్షరం న్యూస్

సాధారణ రైతు కుటుంబంలో జన్మించి.. చిన్ననాటి నుంచే వ్యవసాయ పనులు చేస్తూ.. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, అవమానాలు, ప్రతికూల పరిస్థితులను అధిగమించి చదువులో ప్రతిభ కనబరిచిన డాక్టర్ మర్రిపల్లి రాజు దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో పరిశోధనలు చేసి పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. ఆయన విజయగాథ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నర్సింగరావుపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి రాజు.. రైతు దంపతులు మర్రిపల్లి రాజామల్లు, యాదమ్మల కుమారుడు. చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ పనుల్లో పాల్గొంటూనే చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో చదువును కొనసాగించి విద్యలో అగ్రస్థానంలో నిలిచారు.

### జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించిన రాజు.. రాష్ట్ర స్థాయి అర్హత పరీక్షతో పాటు జాతీయ స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష, శాస్త్ర పరిశోధన అర్హత పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. శాస్త్ర పరిశోధన అర్హత పరీక్షలో దేశవ్యాప్తంగా 53వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. 2018-19 సంవత్సరంలో దేశంలోని నాలుగు ఐఐటీలు, ఐదు జాతీయ సాంకేతిక విద్యాసంస్థల్లో పీహెచ్‌డీ ప్రవేశానికి ఎంపిక కావడం విశేషం. అనంతరం దేశంలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన ఐఐటీ మద్రాస్‌లో పీహెచ్‌డీ పరిశోధనలో చేరారు. ఏడాది అనంతరం ఉత్తరాఖండ్‌లోని ప్రతిష్ఠాత్మక ఐఐటీ రూర్కీలో తన పరిశోధనను కొనసాగించారు.

### క్యాన్సర్ నివారణపై కీలక పరిశోధన

ఐఐటీ రూర్కీలో సేంద్రీయ రసాయన శాస్త్రం, ఔషధ రసాయన శాస్త్ర విభాగాల్లో పరిశోధన చేపట్టిన డాక్టర్ రాజు.. క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే సరికొత్త ఔషధాల తయారీ, కణంలోని డీఎన్ఏతో పరస్పర చర్య జరిపే ఔషధ సమ్మేళనాల అభివృద్ధి, వాటి రసాయన లక్షణాలపై విస్తృతంగా పరిశోధనలు చేశారు.ప్రముఖ ఆచార్యులు రామకృష్ణ పెద్దింటి పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ పరిశోధనకు సంబంధించిన పలు పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించారు.విజయవంతంగా పీహెచ్‌డీ పూర్తి ఆయన తన పరిశోధన గ్రంథాన్ని (థీసిస్) “సింథసిస్, బయోఫిజికల్ క్యారెక్టరైజేషన్ అండ్ సెల్యులర్ ఎవాల్యుయేషన్ ఆఫ్ అంత్రక్వినోన్ డెరివేటివ్స్ స్టెబిలైజింగ్ హ్యూమన్



టెలోమెరిక్ జి-క్వాడ్రుప్లెక్స్ డిఎన్ఏ ఫర్ యాంటి క్యాన్సర్ అప్లికేషన్స్ “అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించి పీహెచ్‌డీని విజయవంతంగా పూర్తి చేశారు.ఈ నెల 20న ఐఐటీ రూర్కీలో జరిగిన ఘనమైన పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమంలో సంస్థ సంచాలకులు ఆచార్య కమల్ కిషోర్ పంత్ చేతుల మీదుగా డాక్టర్ మర్రిపల్లి రాజు పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ కుమార్ దోవల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### పట్టుదల ఉంటే అత్యున్నత లక్ష్యాలు సాధ్యం

ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి.. వ్యవసాయ పనులు చేస్తూనే చదువును కొనసాగిస్తూ.. ఎలాంటి కార్పొరేట్ కోచింగ్ సౌకర్యాలు లేకుండానే దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీ మద్రాస్, ఐఐటీ రూర్కీలలో పరిశోధనలు చేసి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. కష్టాలు ఎన్ని ఎదురైనా పట్టుదల, కఠిన శ్రమ, అంకితభావంతో ముందుకు సాగితే అనుకున్న అత్యున్నత లక్ష్యాలను సాధించవచ్చని డాక్టర్ మర్రిపల్లి రాజు నిరూపించారని పలువురు అభినందిస్తున్నారు. ఆయన విజయగాథ గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, విద్యావేత్తలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -27(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సంఘం అధ్యక్షులు తడుక బాలకిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మశ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. దేశ స్వతంత్రం కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, తెలంగాణ కోసం మంత్రి పదవిని వదిలి, తొలి తరం ఉద్యమంలో భాగస్వాములు అయినారని, చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గౌడ కృష్ణాహరి,బిట్ల దేవానందం, గౌడ సహదేవ్, గౌడ మల్లేశం, ఆమంచి సత్యనారాయణ, ఆమంచి వంశీ,ఆడెపు సత్యనారాయణ పాల్గొన్నారు.



# బంధన్ కల్ లో ‘ఉల్లాస్’ అక్షరాస్యత పరీక్ష: మహిళల ఉత్సాహం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -27(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బంధన్ కల్ ప్రభుత్వ పాఠశాలలో మహిళల కోసం ‘ఉల్లాస్’ అక్షరాస్యత ప్రత్యేక పరీక్షా కేంద్రాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ పరీక్షా కేంద్రానికి గ్రామ పరిధిలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పరీక్షలు రాశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం కు ముఖ్య అతిథి గా గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువు అనేది కేవలం అక్షరాలకే పరిమితం కాదని, మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఒక అస్త్రమని పేర్కొన్నారుమహిళలు విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో తమ కళ్ళమీద తాము నిలబడటమే కాకుండా, కుటుంబాలను సైతం ఉన్నత స్థానాల్లో నిలబెట్టగలరని వివరించారు. నిరక్షరాస్యతను నిర్మూలించి, ప్రతి ఒక్కరినీ విద్యావంతులను చేయడమే ఈ ‘ఉల్లాస్’ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు.చదువుకోవడానికి వయసుతో నిమిత్తం లేదని, లభించిన ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ విద్యా అవగాహన పరీక్షా నిర్వహణ. కార్యక్రమంలో సీసీ పదిరే రమేష్ సి ఏ లు గ్రామంలోని అన్ని వి ఓ అధ్యక్షులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# బహుజన పితామహుల ఆశయాల సాధనే ధ్యేయం

## బహుజన పరివర్తన వేదిక అధ్యక్షులు మారపల్లి బిక్షపతి

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:

బహుజన పితామహులు సర్దార్ సర్వాయి పాపన్న, యాదవ కాటమరాజు, పండుగ సాయన్న, చాకలి ఐలమ్మల జయంతోత్సవాల సందర్భంగా బహుజన పరివర్తన వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో డాక్టర్లు, న్యాయవాదుల అభినందన సభ నిర్వహించారు. మారపల్లి బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటి సామ్రాజ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా బహుజన పరివర్తన వేదిక అధ్యక్షులు మారపల్లి బిక్షపతి మాట్లాడుతూ బహుజన పితామహులు సర్దార్ సర్వాయి పాపన్న, యాదవ కాటమరాజు, పండుగ సాయన్న, చాకలి ఐలమ్మలు సమాజం కోసం చేసిన పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయాల సాధనే లక్ష్యంగా బహుజన పరివర్తన వేదిక పనిచేస్తుందని తెలిపారు. త్వరలోనే గ్రామ గ్రామాన బహుజన పరివర్తన వేదిక కమిటీలను ఏర్పాటు చేసి, పితామహుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించేలా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందన్నారు. పితామహుల పోరాటాలు, త్యాగాల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంటి సామ్రాజ్యం మాట్లాడుతూ బహుజన సమాజం ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో విద్యావంతులు, న్యాయవాదులు, వైద్యులు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బహుజన సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. బహుజన పితామహుల చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురంజన్, గూడపు సారంగపాణి, ములుగురు సదయ్య, కొత్తూరు రమేష్, మైపాల్ యాదవ్, కనకం తిరుపతి, అందె కుమార్, సరిగుమ్ముల హరిప్రసాద్, వెంకటరమణ, మనోహర్‌తో పాటు పలువురు డాక్టర్లు, న్యాయవాదులు, బహుజన పరివర్తన వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.



# ‘మహిళలు విద్యపై ఆసక్తి చూపడం అభినందనీయం

## అమ్మకు అక్షరమాల’ కార్యక్రమంలో సర్పంచ్

పెద్దపల్లి ఓదెల సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో “అమ్మకు అక్షరమాల” కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి సభ్యులకు నిర్వహించిన పరీక్ష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణను పరిశీలించి, మహిళలు విద్యపై ఆసక్తి చూపడం అభినందనీయమని సర్పంచ్ తెలిపారు. మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు నూనె పద్మ, సంధ్య, వివో లు, స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## - కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి, తెలంగాణకు చేసిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన దశాబ్దాల పాటు అలుపెరగని కృషి చేశారని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇల్లు,ఆస్తులను సైతం అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27న ప్రస్తుత కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గ్రామంలో జన్మించారని సీపీ తెలిపారు. 1952లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన ఆయన, అనంతరం 1967, 1972 సంవత్సరాల్లో భువనగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని పేర్కొన్నారు. 1957 నుంచి 1960 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, అనంతరం దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో ఎక్సైజ్,చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక,సమాచార శాఖ మంత్రిగా సేవలందించారని తెలిపారు. 1969లో జరిగిన తొలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని సీపీ పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తూ ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టడంతో పాటు, ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కూడా సత్యాగ్రహం నిర్వహించారని గుర్తుచేశారు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన ప్రదర్శించిన పోరాట పటిమ, త్యాగం,నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశసేవకు, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఆర్ఐ మల్లేశం,వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది,ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఆదివారం ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పూలమాలలు వేసి కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకున్నారు. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు, ప్రజా సమస్యలపై ఆయన సాగించిన పోరాటం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత, ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం కోసం సమష్టిగా పనిచేయాలని అన్నారు.కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్ష్మీనర్సయ్య, తాడగొండ నర్సయ్య, ఎల్తూరి సరిత రాజయ్య, శ్రీనివాస్ యాదవ్, బొంగ మహేష్, జక్కుల ప్రవీణ్, బియ్యాల మహేందర్, అరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, స్థానికులు కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.



# అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది - మాజీ సర్పంచ్ శివకుమార్

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 27:

అన్ని దానాల కంటే రక్త దానం గొప్పదని రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో స్థానిక వెలుగు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం ఆయన పాల్గొని మాట్లాడారు క్యాన్సర్,రక్తదానంపై అవగాహన కలిగిస్తూ వెలుగు యూత్ సొసైటీ సభ్యులు రెడ్ క్రాస్ సంస్థతో కలిసి ఈ మెగా శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు, ఉదయం 9 గంటల నుండి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు. మధ్యాహ్నం వరకు మొత్తం 40 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధ్యక్షులు గండికోట రవీందర్, ఉపాధ్యక్షులు యాకస్వామి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,సంయుక్త కార్యదర్శి సుమన్, నూనె రాజు,ఎండీ.పాష,పల్లపు మురళి,గండికోట మహేందర్, సాంబ రాజు, మరకల వెంకట్ రెడ్డి, ప్యారపు రాములు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీనగర్ మండలం 87వ బూత్‌లో మన్ కీ బాత్ 138వ ఎపిసోడ్ వీక్షణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం నియోజకవర్గంలోని లక్ష్మీనగర్ మండలం 87వ బూత్‌లో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే మన్ కీ బాత్ 138వ ఎపిసోడ్‌ను బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణితో పాటు పార్టీ కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా మన్ కీ బాత్ కార్యక్రమంలోని సందేశాలను కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. ప్రజలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రద్ధగా విన్నారు. ఈ కార్యక్రమంలో మన్ కీ బాత్ కన్వీనర్ మాచా విశ్వాస్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్ష్మీనర్సయ్య, తాడగొండ నర్సయ్య, ఎల్తూరి సరిత రాజయ్య, శ్రీనివాస్ యాదవ్, బొంగ మహేష్, జక్కుల ప్రవీణ్, బియ్యాల మహేందర్, అరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పోరాడాలి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

కుల వ్యవస్థను, దానికి అండగా నిలుస్తున్న మనువాద భావజాలాన్ని నిర్మూలించేందుకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ పోరాటాలను కొనసాగించాలని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తోకల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దంపేట్ భగత్‌సింగ్ భవన్‌లో సత్యశోధక్ సమాజ్ 154వ ఆవిర్భావ వార్షికోత్సవం సందర్భంగా అంతర్గాం సబ్‌డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల రమేష్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి కుల నిర్మూలన ఉద్యమానికి బలమైన పునాది వేశారని తెలిపారు. సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు కుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దళితుల భూములను బలవంతంగా గుంజుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని, కుల వివక్ష, కుల దురహంకార దాడులు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల సమస్య దళితులకు మాత్రమే సంబంధించినది కాదని, సమస్త శ్రామిక వర్గానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. కుల నిర్మూలన ఉద్యమాన్ని వర్గ పోరాటాలతో ముడిపెట్టి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సదస్సుకు మండల నాయకులు, వార్డు సభ్యులు మాలేం తిరుపతి అధ్యక్షత వహించారు. జిల్లా నాయకులు ఈ. నరేష్, జి. సత్యనారాయణరెడ్డి, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, అరుముల్ల తిరుపతి, ఐ. రాజేశం, దూలం సతీష్, ఈదునూరి బాబు, బండి సతీష్, పొనగంటి క్రాంతికుమార్, తూల్ల గట్టయ్య, ఉప్పులేటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని చిరు వ్యాపారి మృతి

## టీవీఎస్ ఎక్సెల్‌తో సహా 500 మీటర్లు ఈడ్చుకెళ్లిన లారీ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**



రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా సున్నంబట్టి ప్రాంతానికి చెందిన అరుణ్‌కుమార్ గోస్వామి (49) చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బిస్కెట్లు తదితర వస్తువులను అంగళ్లలో విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం ఎన్టీపీసీ వారపు సంతలో వ్యాపారం చేసేందుకు వచ్చిన అరుణ్‌కుమార్ గోస్వామి అన్నపూర్ణ కాలనీలో వ్యాపారం ముగించుకుని టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై మేడిపల్లి సెంటర్ వద్ద రహదారి దాటుతున్నాడు. అదే సమయంలో రాజీవ్ రహదారి వైపు నుంచి వచ్చిన లారీ అతడిని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు అరుణ్‌కుమార్‌తో పాటు ద్విచక్రవాహనం లారీ ముందు భాగంలోని టైర్లలో ఇరుక్కుపోయి సుమారు 500 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎన్టీపీసీ పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. లారీ ముందు భాగంలోని టైర్లలో ఇరుక్కున్న వాహనం, మృతదేహాన్ని బయటకు తీసేందుకు క్రేన్ సహాయం తీసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రామగుండానికి చెందిన లారీ డ్రైవర్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.





# తెలంగాణ ఉద్యమకారులకు 20 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

**సర్పంచ్ నుంచి ఎంపీ వరకు ఉద్యమకారులకు ప్రాతినిధ్యం కల్పించాలి**

**ప్రాణాలు కోల్పోయిన, అవయవాలు కోల్పోయిన, జైలు పాలైన ఉద్యమకారులను గుర్తించాలి**

**అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక విధానం ప్రకటించాలి**

**స్వాగత ఉపన్యాసంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎక్కటీ సంజీవరెడ్డి**



**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎక్కటీ సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తించి, అన్ని రాజకీయ పార్టీలు వారికి 20 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక విధానాన్ని ప్రకటించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనేక త్యాగాలు, పోరాటాలతో సాగిందని సంజీవరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం కోసం వేలాది మంది ఉద్యమకారులు నిరసనలు, ఆందోళనలు, ర్యాలీలు, ధర్నాల్లో పాల్గొని తమ జీవితాలను ఉద్యమానికి అంకితం చేశారని తెలిపారు. ఉద్యమ సమయంలో అనేక మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడి అవయవాలు కోల్పోయారని చెప్పారు. పలువురు ఉద్యమకారులు కేసులు ఎదుర్కొని జైలు పాలయ్యారని గుర్తుచేశారు. రాష్ట్ర సాధన అనంతరం కూడా ఉద్యమకారుల త్యాగాలను విస్మరించకుండా వారికి గౌరవం, గుర్తింపు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల కుటుంబాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సామాజికంగా, రాజకీయంగా వారికి అండగా నిలవాలని కోరారు.

**సర్పంచ్ నుంచి ఎంపీ వరకు అవకాశం కల్పించాలి**

ఉద్యమకారులకు గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు రాజకీయ అవకాశాలు కల్పించాలని ఎక్కటీ సంజీవరెడ్డి కోరారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా, మండల పరిషత్‌లలో ఎంపీటీసీలుగా, జిల్లా పరిషత్‌లలో జెడ్పీటీసీలుగా, శాసనసభలో ఎమ్మెల్యేలుగా, పార్లమెంట్‌లో ఎంపీలుగా ఉద్యమకారులకు అవకాశం కల్పించే విధంగా అన్ని రాజకీయ పార్టీలు తమ విధానాలను రూపొందించాలని సూచించారు. కేవలం ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడం మాత్రమే కాకుండా రాజకీయ పార్టీల సంస్థాగత నిర్మాణంలోనూ ఉద్యమకారులకు సముచిత స్థానం ఇవ్వాలని అన్నారు. పార్టీ పదవులు, కమిటీలు, స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యమకారుల పాత్రను గుర్తించి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

**త్యాగాలను గుర్తించి రాజకీయ గుర్తింపు ఇవ్వాలి**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారి త్యాగాలకు రాజకీయ గుర్తింపు లభించినప్పుడే వారి పోరాటానికి పూర్తి గౌరవం దక్కినట్లవుతుందని సంజీవరెడ్డి అన్నారు. ఉద్యమంలో ముందుండి పోరాడిన అనేక మంది ప్రస్తుతం రాజకీయ అవకాశాలకు దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారుల కుటుంబాలు, అవయవాలు కోల్పోయిన బాధితులు, కేసులు ఎదుర్కొన్న వారు, జైలు జీవితాన్ని అనుభవించిన ఉద్యమకారులను గుర్తించి వారి సేవలను అధికారికంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమంలో వారి పాత్రను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని కోరారు.

**ఎన్నికలకే పరిమితం కాకుండా ప్రాధాన్యం**

ఉద్యమకారులను ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తు చేసుకోకుండా, పార్టీ నిర్ణయాల్లోనూ వారికి ప్రాధాన్యం కల్పించాలని ఎక్కటీ సంజీవరెడ్డి అన్నారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారిని గుర్తించి రాజకీయ నిర్ణయాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల సమస్యలపై ఒకే వేదికపై చర్చించాలని, 20 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశంపై తమ పార్టీ విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం వారి త్యాగాలకు ఇచ్చే గౌరవంగా భావించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడంతో పాటు, ఆ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని గుర్తించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యతగా భావించాలని ఎక్కటీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఉద్యమకారులకు రాజకీయంగా అవకాశాలు కల్పించేందుకు అన్ని పార్టీలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేత్రదాత కొట్టూరి లింగయ్యకు వందనం

**పెద్దపల్లి /ఓదెల సెప్టెంబర్27 (అక్షరం న్యూస్)**

నేత్రదాత కొట్టూరి లింగయ్య కు ఘనంగా సంస్మరణ సభఓదెల మండలంలోనిపెద్ద కొమిర గ్రామానికి చెందిన కొట్టురి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందగా లింగయ్య కుటుంబ సభ్యులు సదా ఆశయ ఫౌండేషన్కు నేత్రాలు దానం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారంకొమిర గ్రామంలో 11వ రోజు సందర్భంగా నేత్రదాతకు ఘనంగా సంస్మరణ సభ నిర్వహించి కుటుంబ సభ్యులకు సదా ఆశయ ఫౌండేషన్ జ్ఞాపకం అందించిన ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మ చారి ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన బంధుమిత్రులకు శరీర నేత్ర అవయవ దానాల గురించి అవగాహన కల్పించారు శరీర అవయవ దానాలు చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడమే కాక వాళ్ళ కుటుంబాలలో వెలుగులు నింపిన వారం అవుతామని చనిపోయిన తర్వాత కాల్చి బూడిద చేసే శరీర అవయవ నేత్ర దానం చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని విలువైన నేత్రాలను దానం చేసేందుకు అందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు మృతుడి భార్య భూలక్ష్మి కుమారులు రాజయ్య శ్రీనివాస్ కోడలు పద్మ లత మరియు మానవులు మనమరాలు తో కలిసి తదితరులు పాల్గొన్నారు



# నేత్రదాత రాజేందర్ కళ్లతో వెలుగులు!

- ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మృతి
- ఇద్దరికి చూపునిచ్చేలా నేత్రదానం
- కుటుంబ సభ్యుల అంగీకారంతో కార్నియాల సేకరణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ప్రమాదవశాత్తు మృతి చెందిన సింగరేణి ఉద్యోగి వేముల రాజేందర్ (53) నేత్రదానం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. కమాన్‌పూర్ మండలం రొంపికుంటకు చెందిన రాజేందర్.. సింగరేణి ఏఎల్‌పీ మైన్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ, స్థానిక 8వ కాలనీలోని పోతన కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇంటివద్ద ఉసిరికాయల కోసం చెట్టు ఎక్కిన రాజేందర్ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సూచనలతో రొంపికుంట సదాశయ ఫౌండేషన్ బాధ్యుడు మల్లయ్య కుటుంబ సభ్యులను సంప్రదించారు. వారి అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సాంకేతిక నిపుణుడు ప్రదీప్ రాజేందర్ రెండు కళ్ల కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. రాజేందర్ తల్లి నర్సమ్మ, భార్య సత్తెమ్మ, కుమార్తె ప్రవలిక, సోదరుడు వేముల కనుకయ్య, వదిన రాజేశ్వరి, ఇతర కుటుంబ సభ్యులు, స్నేహితులు నేత్రదానానికి సహకరించారు.

**మరణం తర్వాతా వెలుగు..**

రాజేందర్ నేత్రదానం వల్ల సేకరించిన కార్నియాలతో ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంది. ఒకరి మరణం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపేలా నేత్రదానం చేయడం స్ఫూర్తిదాయకమని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. మరణించిన వారి కళ్లను మట్టిలో కలపకుండా నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి బిస్మచారి, గౌరవ అధ్యక్షుడు, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్ నేత్రదాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు భద్రాద్రి కలెక్టరేట్ ముట్టడి

## కదంతొక్కనున్న కాంగ్రెస్ శ్రేణులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**



సెప్టెంబర్ 27: ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే నిరసనను విజయవంతం చేయాలని ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) కోఆర్డినేటర్ సురభి రాజేష్ పిలుపునిచ్చారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల ప్రకారం సోమవారం (సెప్టెంబరు 28న) ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్ వద్ద 'మహాధర్నా' నిర్వహించనున్నట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే పునాది అని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాల్సిన ప్రాథమిక బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, ఓటర్ల జాబితా రూపకల్పనలో అవలంబిస్తున్న తీరుపై అనేక సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో అర్హులైన వారందరికీ స్థానం కల్పించాలని, పేర్ల తొలగింపులు లేదా మార్పుల విషయంలో పారదర్శక పరిశీలన జరిపి అభ్యంతరాలకు పూర్తి అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా వ్యవహరించినప్పుడే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. ఈసీ తీరును నిరసిస్తూ నిర్వహించే ఈ ఆందోళనలో ములకలపల్లి మండల బీఎల్ఏలు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామికవాదులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**పెద్దపల్లి/ ఓదెల 27సెప్టెంబర్(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు నిర్వహించారు కొండా లక్ష్మణ్ బాబూజీ చిత్రపటానికి పూలమాలయ ఘనంగా నివాళులర్పించారు ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం. ఓదెల పద్మశాలి సంగం గౌరవ అధ్యక్షులు మెరుగు భీష్మ చారి మాజీ అధ్యక్షులు క్యాతం వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు క్యాతం శ్రీనివాస్ క్యాతం మల్లేశం కొంపెల్లి సతీష్ క్యాతం రాజేంద్రప్రసాద్ సదానందం సత్యనారాయణ లింగమూర్తి వడ్డేపల్లి పరంధాములు శ్రీరాముల మల్లేశం తాటికొండ సత్యం వంగరి చందు సింగని రాజేందర్ బూర రామచంద్రం ఆడెపు రవి అరూకాల సదానందం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు



# సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నాం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

- అర్హులందరికీ రేషన్ కార్డులు.. ఆహార భద్రతే లక్ష్యం..
- తెలంగాణలో 3.42 కోట్ల మందికి ఆహార భద్రత
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 27: అక్షరం న్యూస్**

పదేళ్లపాటు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసిందని రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఆదివారం నేరేడుచర్లలోని స్థానిక విందు ప్రాంగణంలో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల ప్రజలకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టామని పేర్కొన్నారు. 2025 జనవరి 1 నాటికి రాష్ట్రంలో 89,95,282 రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16,32,810 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశామని తెలిపారు. ఈ కొత్త కార్డుల ద్వారా మరో 61,09,544 మందికి ఆహార భద్రత కల్పించామని వివరించారు. పాత, కొత్త కార్డులు కలిపి ప్రస్తుతం తెలంగాణలో 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, వీటి ద్వారా 3,42,57,109 మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని వెల్లడించారు. రాష్ట్రంలోని దాదాపు ప్రతి కుటుంబానికీ ఆహార భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందడానికి ఉపయోగపడే పత్రం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు ఆహార భద్రతతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందించే కీలకమైన ఆధారమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికీ రేషన్ కార్డు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికీ ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలు కూడా గౌరవంగా నాణ్యమైన బియ్యం తినాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న, జిల్లా ఎస్పీ నరసింహ, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, పాలకవీడు మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జెడ్పీటీసీ మోతిలాల్, గరిడేపల్లి మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, తహసీల్దార్లు సైదులు, వాజిద్, స్రవంతి, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జమ్మికుంట పట్టణంలో వ్యక్తి అనుమానాస్పద మృతి

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్ :**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ని మోత్కులగూడెం గ్రామానికి చెందిన బలబద్ర రామారావు (60) అనుమానాస్పద స్థితిలో మృతి పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్. తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారంకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామారావు గతంలో పలుమార్లు జీవితంపై విరక్తితో చనిపోతానని మాట్లాడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 26న బాత్‌రూంలో కిందపడటంతో పక్కింటివారు అతడిని మంచంపై కూర్చోబెట్టారు. 27వ తేదీ ఉదయం రామారావు భార్య శివమ్మ ఫిర్యాదుదారుడికి సమాచారం ఇవ్వడంతో ఇంటికి వెళ్లి చూడగా గొంతు వద్ద గాయంతో రక్తస్రావం జరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి మృతికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గా అరకాల వీరేశలింగం విజయం

## ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్:**

జమ్మికుంట పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అధ్యక్షులు గా విజయం సాధించిన శ్రీ అరకాల వీరేశలింగంను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతనంగా డైరెక్టర్లుగా ఎన్నికైన వారిని అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు 12వ వార్డులోని పద్మశాలి కుటుంబ సభ్యులతో తనకు ఎంతోకాలంగా అనుబంధం ఉందన్నారు. పద్మశాలి కుల బాంధవులు తనపై చూపిన ఆదరణ, నమ్మకానికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడినై ఉంటానని తెలిపారు. పద్మశాలి సేవా సంఘం ఎన్నికల్లో అరకాల వీరేశలింగం అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం అభినందనీయమన్నారు. సంఘం అభివృద్ధికి, పద్మశాలి కుటుంబాల సంక్షేమానికి నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పద్మశాలి కుల బాంధవులకు ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని మున్సిపల్ చైర్మన్ స్పష్టం చేశారు. సంఘం చేపట్టే సామాజిక, సంక్షేమ కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డి రాము, పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

## పద్మశాలి పట్టణ అధ్యక్షుడు: విద్య రవికుమార్

- ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టన కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆదివారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జ యంతి వేడుకలను పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షు డు విద్య రవికుమార్ నేత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంత రం పట్టణ అధ్యక్షుడు విద్య రవికుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా పోరాడారను, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవికి సైతం రాజీనామాచేసి, ధైర్యంగా పో రాడి మలిదశ ఉద్యమంలో సైతం తన సేవలను అం దించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి వర్గానికి చెం దిన వారు కావడం మన అందరికీ గర్వకారణమని అ న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ఉ పాధ్యక్షులు షేర్ల సోమేశ్వర్, తమ్మల శ్యామ్ సుందర్, మూడ దుర్గయ్య, నాగుల నరసింలు, ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం, పట్టణ కమిటీ సభ్యులు సామల తాటిచె ట్టు శ్రీనివాస్, సామల మోహన్, నాగుల యాదగిరి, గో స్కే బాలకిషన్, పాండి పెద్దమనుషులు గూడ రామకృష్ణ, షేర్ల రాజేశ్వర్, గోస్కే హనుమంతు, చిలువరి ఆగమ య్య,వంగరి రఘు, తమ్మల రమేష్ తదితరులు పాల్గొ న్నారు.



# గణేష్ లడ్డూకు రికార్డు ధర..

- రూ.1.11 లక్షలకు దక్కించుకున్న శాగ ప్రకాష్ దంపతులు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 27:**

మండలంలోని ఖిలాషాపూర్ గ్రామం పదవ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. శనివారం రాత్రి గణపతి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. వేలంలో మొదటి లడ్డూను గ్రామానికి చెందిన శాగ ప్రకాష్‌విజయ దంపతులు రూ. 1,11,116లకు దక్కించుకున్నారు. రెండో లడ్డూను శాగ దేవరాజ్‌రాధా దంపతులు రూ. 51,116లకు సొంతం చేసుకున్నారు. రఘునాథపల్లి మండల పరిధిలో గణేష్ లడ్డూకు పలికిన ధరల్లో రూ. 1,11,116 ధర రికార్డు స్థాయిలో నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు. లడ్డూ వేలం సందర్భంగా గణేష్ భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రంగు సంతోష్ కుమార్, శాగ బన్నీ, శగ కుమార్.ల్, కాగితాల రాములు, శా గ కమలహాసన్, శాగ రోషన్, శాగ పింకు, శాగ ప్రమోద్, చిటకోయిల హరీష్, శాగ సంజయ్.ల్, సదేశ్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ లేబర్ సెల్ జిల్లా కో-కన్వీనర్‌గా ఎల్తూరి రాజయ్య

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

పెద్దపల్లి జిల్లా బీజేపీ లేబర్ సెల్ విభాగం కో-కన్వీనర్‌గా గోదావరిఖని జీఎంకేకు చెందిన ఎల్తూరి రాజయ్య నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ తడగొండ నర్సయ్య ఆదివారం రాజయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సమాజ సేవను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తూ, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నియామకంపై ఎల్తూరి రాజయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందె శ్రీనివాస్, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ తడగొండ నర్సయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.



# బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి మద్దతు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**



బ్యాంకు ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు చేపట్టనున్న దేశవ్యాప్త మూడు రోజుల సమ్మెకు ఎఐటియుసి పెద్దపల్లి జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు చాలాకాలంగా వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగంలో పెరిగిన పని గంటలు, అధిక పనిభారం, నిరంతర లక్ష్యాల ఒత్తిడి కారణంగా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్యం, కుటుంబ జీవితం, పనిజీవిత సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని వారానికి ఐదు రోజుల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల బలోపేతానికి చర్యలు తీసుకోవడంతో పాటు సామాన్య ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించాలని అన్నారు. బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి సిబ్బంది కొరతను నివారించాలని, అధిక లక్ష్యాల పేరుతో ఉద్యోగులపై ఒత్తిడి, వేధింపులను నిలిపివేయాలని కోరారు. సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభమయ్యే 72 గంటల సమ్మెను విజయవంతం చేసేందుకు జిల్లాలోని కార్మికవర్గం బ్యాంకు ఉద్యోగులకు అండగా నిలవాలని కడారి సునీల్ పిలుపునిచ్చారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

## ఆయన స్ఫూర్తితో ప్రజా హక్కుల కోసం పనిచేయాలి: మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**

స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అన్నారు. తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసి, మలిదశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గతంలో నిర్ణయించామని, విగ్రహం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకున్నప్పటికీ పద్మశాలి కుల సంఘం అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గాంధీ చౌరస్తాలో కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డి రాము సూచించిన విధంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆ ప్రాంతానికి లిలి'కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్'లిలిగా పేరు పెట్టే కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కార్యక్రమం కారణంగా ఈ కార్యక్రమం కొంత ఆలస్యమైందని, వచ్చే జయంతి, వర్ధంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. వచ్చే జయంతి వేడుకలను విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పద్మశాలి కుటుంబ సభ్యులందరూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రతి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుంచు రమాదేవి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డి రాము, మాజీ జడ్పీటీసీ అరుకల వీరేశలింగం, బొద్దుల రవీందర్, ఉడుత రమేష్‌తో పాటు పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడుదాం

## పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్

**కరీంనగర్/హుజురాబాద్/, సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**

భారత జాతీయోద్యమ వీరుడు షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థులు, యువత పుణికి పుచ్చుకుని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పి.డి.ఎస్.యు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 119వ జయంతి వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్.ఎం.హెచ్. హాస్టల్‌లో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగిడి కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పేద విద్యార్థులందరికీ నాణ్యమైన, సమాన విద్య అందించడంతో పాటు వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులను కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ప్రశ్నిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం, విజిలెన్స్ అధికారుల తనిఖీలు నిర్వహించడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత తమ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు రవితేజ, అంజి, ఆనంద్, చరణ్, అభి తదితరులు పాల్గొన్నారు.



# రూ.లక్ష ప్రీమియం.. రూ.21.56 లక్షల క్లెయిమ్

## మూడు నెలలకే పాలసీదారుడు మృతి.

## నామినీ ఖాతాలో రూ.21,56,400 జమ

**మద్నూర్ / సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

బాన్సువాడకు చెందిన గురుజాల పవన్ (46) కుటుంబానికి జీవిత బీమా పాలసీ ద్వారా రూ.21.56 లక్షల ఆర్థిక భరోసా లభించింది. జనవరి 2026లో ఆయన టాటా ఏ. ఐ. ఏ. లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు చెందిన పాలసీ తీసుకుని రూ.1,00,000( ఒక లక్ష ) ప్రీమియం చెల్లించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాలసీ తీసుకున్న సుమారు మూడు నెలలకే ఏప్రిల్ 2026లో గురుజాల పవన్ గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దీంతో పాలసీ నిబంధనల ప్రకారం క్లెయిమ్ కోసం దరఖాస్తు చేశారు. నామినీ ఖాతాలో రూ.21.56 లక్షలు క్లెయిమ్‌కు సంబంధించిన ప్రక్రియ పూర్తయిన అనంతరం టాటా ఏ. ఐ. ఏ ఇన్సూరెన్సు సంస్థ రూ.21,56,400 మొత్తాన్ని పాలసీ నామినీ గురుజాల సావిత్రి బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేవలం రూ.1 లక్ష ప్రీమియం చెల్లించిన తర్వాత అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్దను కోల్పోయినప్పటికీ, బీమా పాలసీ ద్వారా కుటుంబానికి గణనీయమైన ఆర్థిక సహాయం లభించిందని వారు పేర్కొన్నారు. కుటుంబానికి ఆర్థిక భరోసా ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, అనుకోని పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో జీవిత బీమా పాలసీలు ఉపయోగపడతాయని తెలిపారు. అయితే ప్రతి పాలసీకి వర్తించే నిబంధనలు, కవరేజీ, క్లెయిమ్ అర్హతలు పాలసీ పత్రాలను బట్టి మారుతాయని పేర్కొన్నారు. పాలసీదారు: గురుజాల పవన్ వయసు: 46 సంవత్సరాలు ప్రీమియం: రూ.1,00,000 క్లెయిమ్ మొత్తం: రూ.21,56,400 నామినీ: గురుజాల సావిత్రి బీమా సంస్థ: టాటా ఏ. ఐ. ఏ.లైఫ్ ఇన్సూరెన్స్.




# తెలంగాణ తిరుమలలో లింగాయత్ ఉపాధ్యాయుల ఆధ్యాత్మిక సందర్శన

**మద్నూర్ / సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని లింగాయత్ సమాజానికి చెందిన ఉపాధ్యాయులు, లెక్చరర్లు సందర్శించారు. మద్నూర్, జుక్కల్, బిచ్కుంద మండలాలకు చెందిన లింగాయత్ సమాజ ఉపాధ్యాయులు కలిసి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో ఐక్యత, సేవాభావం, విద్యా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు తమవంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. లింగాయత్ సమాజానికి చెందిన ఉపాధ్యాయులు, లెక్చరర్లు పరస్పరం కలుసుకుని విద్యా రంగానికి సంబంధించిన అంశాలతో పాటు సమాజ అభివృద్ధి, యువతలో విద్యా ప్రాధాన్యత పెంపొందించడం, సాంస్కృతిక విలువలను కాపాడటం వంటి విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడు డాక్టర్ మారోతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గంగాధర్తో పాటు మద్నూర్, జుక్కల్, బిచ్కుంద మండలాలకు చెందిన పలువురు లింగాయత్ సమాజ ఉపాధ్యాయులు, లెక్చరర్లు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ ఆధ్యాత్మిక పర్యటన తమకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించిందని వారు తెలిపారు.



# సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జమ్మికుంటలో రక్తదాన శిబిరం

## - ప్రధాని మోదీ సేవా స్ఫూర్తితో 50 మంది కార్యకర్తల రక్తదానం

**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జమ్మికుంట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, యువ మోర్చా అధ్యక్షులు తూర్పాటి శంకర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిని మల్లేశం, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సంగ నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, దేశ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. నిత్యం ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మోదీని స్ఫూర్తిగా తీసుకుని యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలిచి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, బైరెడ్డి వెంకట రమణారెడ్డితో పాటు సుమారు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలతో తన మనసులోని మాటను పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. దేశ అభివృద్ధి, ప్రజాసేవకు సంబంధించిన అంశాలను నాయకులు కార్యకర్తలకు వివరించారు.

**కోండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి**



అదేవిధంగా జమ్మికుంట పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమ నాయకుడు కోండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిని మల్లేశం హాజరై కోండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోండా లక్ష్మణ్ బాపూజీ ప్రజా జీవితాన్ని, తెలంగాణ కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మండల అధ్యక్షులు దొంతరవేన రమేష్ యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి వెంకట రమణారెడ్డి, పుప్పాల రఘు, నరసింహ రాజు, సంపత్ రావు, కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాకూర్, పనికారి రమేష్‌తో పాటు నాలుగు మండలాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామారెడ్డి వద్దు.. నిజామాబాద్ ముద్దు!

- మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో విలీనం చేయాలని ప్రజల డిమాండ్
- ఆగస్టు 24న ప్రజావాణిలో ఫిర్యాదు.
- నివేదిక కోరుతూ అధికారులకు సర్క్యులర్.
- మద్నూర్‌నిజామాబాద్ సుమారు 70 కి.మీ.
- కామారెడ్డి సుమారు 110 కి.మీ. అంటూ ప్రజల వివరణ.



**మద్నూర్ / సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

మద్నూర్ మండలాన్ని ప్రస్తుత కామారెడ్డి జిల్లా నుంచి నిజామాబాద్ జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ మద్నూర్ మండల ప్రజలు తమ డిమాండ్‌ను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మస్కల్‌వార్ శివాజీ అప్ప ఆధ్వర్యంలో సుమారు 20 మంది ప్రజలు కలిసి ఆగస్టు 24న మద్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తమ అభ్యర్థనను అధికారులకు సమర్పించారు. ప్రస్తుతం మద్నూర్ మండలం కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉంది. కామారెడ్డి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లోనూ మద్నూర్ మండలానికి ప్రత్యేక అధికారిక పేజీ ఉంది.

**కలెక్టర్ కార్యాలయం నుంచి సర్క్యులర్**

ప్రజల నుంచి అందిన వినతిపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందించినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ మేరకు మస్కల్‌వార్ శివాజీకి సర్క్యులర్ కాపీ అందజేయడంతో పాటు, బాన్సువాడ డివిజనల్ అధికారి, మద్నూర్ తహసీల్దార్లకు కూడా కాపీలు పంపినట్లు పేర్కొన్నారు. ప్రజల కోరిక, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని జిల్లా మార్పిడి అంశంపై నివేదిక కోరినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారుల నుంచి వచ్చే నివేదికపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.

**దూరం.. రాకపోకలే ప్రధాన కారణం**

మద్నూర్ నుంచి నిజామాబాద్ వైపు సిర్పూర్, పోతంగల్, కోటగిరి, రుద్రూర్, బోధన్ మీదుగా వెళ్లే మార్గం సుమారు 70 కిలోమీటర్లు ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు మద్నూర్ నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి బిచ్కుంద, బాన్సువాడ, గాంధారి మీదుగా సుమారు 110 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని చెబుతున్నారు. కామారెడ్డి జిల్లా అధికారిక సమాచారం ప్రకారం మద్నూర్ ప్రాంతం నిజామాబాద్ జిల్లా సరిహద్దుకు సమీపంలో ఉంది. మద్నూర్‌కు సమీప రైల్వే స్టేషన్ బోధన్ అని, కామారెడ్డి జిల్లా కేంద్రం సుమారు 101 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కల్పించాలంటున్న ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి రావడం వల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు, వైద్యం, విద్య, ఇతర పరిపాలనా అవసరాల కోసం ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. మద్నూర్ ప్రాంతానికి భౌగోళికంగా, రవాణాపరంగా సమీపంగా ఉన్న ప్రాంతాలతో పరిపాలనా అనుసంధానం ఉండేలా నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు. చారిత్రకంగా కూడా మద్నూర్ ప్రాంతం నిజామాబాద్ జిల్లాతో పరిపాలనా అనుబంధం కలిగి ఉంది. తెలంగాణ జిల్లా పునర్వ్యవస్థీకరణకు ముందు మద్నూర్, జుక్కల్ తదితర మండలాలు నిజామాబాద్ జిల్లాలో ఉండగా, 2016 జిల్లా పునర్వ్యవస్థీకరణలో కామారెడ్డి జిల్లాలోకి వచ్చాయి. 2016 నాటి పునర్వ్యవస్థీకరణ ముసాయిదాలో మద్నూర్ బాన్సువాడ డివిజన్‌లోని ప్రతిపాదిత కామారెడ్డి జిల్లాలో చూపబడింది.

**ప్రజల కోరికపై అధికారుల నివేదిక కీలకం**

మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో విలీనం చేయాలనే డిమాండ్‌పై అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, పరిపాలనా సౌలభ్యం, రవాణా దూరాలు తదితర అంశాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. "ప్రజలకు ఏ జిల్లా కేంద్రం సౌకర్యవంతంగా ఉంటుందో, రాకపోకలకు ఏ మార్గం అనుకూలంగా ఉంటుందో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి" అని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. మద్నూర్ మండల ప్రజల డిమాండ్‌పై ప్రభుత్వం, ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని మస్కల్‌వార్ శివాజీ అప్పతో పాటు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పత్తి కృష్ణారెడ్డి మౌనం వెనుక అంతర్యం ఏంటి?

- అధిష్ఠానం సూచనల మేరకే పత్తి కృష్ణారెడ్డి మౌనమా?
- మునుపటితో పోలిస్తే రాజకీయ అంశాలపై తగ్గిన స్పందన.. అనుచరుల్లో ఆసక్తి

**కరీంనగర్/హుజూరాబాద్/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రైతు సంఘం నేతగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు పొందిన పత్తి కృష్ణారెడ్డి కొంతకాలంగా రాజకీయ అంశాలపై మౌనం పాటించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో పార్టీ కార్యక్రమాలు, రైతు సమస్యలపై చురుకుగా స్పందించిన ఆయన ప్రస్తుతం బహిరంగంగా పెద్దగా స్పందించకపోవడంతో ఆయన అనుచరుల్లో ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, కిందిస్థాయి కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడిగా పత్తి కృష్ణారెడ్డికి తన అనుచరుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. రైతు సమస్యలపై కూడా ఆయన పలు సందర్భాల్లో తన గళాన్ని వినిపించారు. అయితే ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆయన స్పందన తగ్గడంతో అధిష్ఠానం సూచనల మేరకే మౌనం పాటిస్తున్నారా? అనే ప్రశ్న ప్రధానంగా వినిపిస్తోంది. పార్టీ పెద్దల నుంచి ఏదైనా సూచన వచ్చిందా, లేక ప్రస్తుత పరిస్థితుల్లో స్వయంగా రాజకీయంగా మౌనం పాటిస్తున్నారా అన్నది మాత్రం స్పష్టతకు రాలేదు. ఇదే సమయంలో ఆయన మౌనం వెనుక పార్టీ అంతర్గత పరిణామాలు ఉన్నాయనే చర్చలు కూడా అనుచరుల మధ్య వినిపిస్తున్నప్పటికీ, వాటికి సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ లేదు. అందువల్ల ప్రస్తుతం జరుగుతున్న చర్చలను ఊహాగానాలుగానే చూడాల్సి ఉంది. పార్టీ కోసం కష్టకాలంలో



పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన పత్తి కృష్ణారెడ్డి ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు? అధిష్ఠానం సూచనల మేరకు ప్రస్తుతానికి మౌనం కొనసాగిస్తారా? అన్నది ఆయన స్వయంగా స్పందించిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా పత్తి కృష్ణారెడ్డి మౌనం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీస్తుండగా, ఆయన తదుపరి స్పందనపై అనుచరులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సర్వమతాల సారాంశం మానవత్వమే

## ఆకలి తీర్చే సేవ కంటే గొప్ప సేవ మరొకటి లేదు

- యామిని ఆసుపత్రి వైద్యురాలు యామిని కుమారి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్ -:: ఆకలి తీర్చే సేవ కంటే గొప్ప సేవ మరొకటి లేదని యామిని మల్టీస్పెషాలిటీ ప్రముఖ పిల్లల వైద్యురాలు సిరిశెట్టి యామిని కుమారి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మధురబస్తీలో రాజేందర్ మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలుత లక్ష్మీగణపతి మందిరంలో విగ్రహదాతలు దుగ్గి శివప్రసాద్ దంపతులు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ యామిని కుమారి ప్రారంభించి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాజేందర్ మెమోరియల్ యూత్ సభ్యులు,మధుర బస్తీ భక్త బృందం ఎంతో భక్తిశ్రద్ధలతో గణనాథుని నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారని. గణేష్ నిమజ్జనం అనంతరం పవిత్ర గోదావరి నదీ తీరంలో నిమజ్జనం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగించడం, ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన రాజేందర్ మెమోరియల్ యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మధురబస్తీ భక్త బృందం సభ్యులను వారు అభినందించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో యామిని హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు నరసింహ సంజీవ్ రావు,జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ)స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, యెర్రా లింగేష్, ఎడారి లక్ష్మణ్, కనగాల లక్కీ, జంగం జస్వంత్, ధనుంజయ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ పటేల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ / సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలం మిర్జాపూర్ హనుమాన్ మందిర్ మాజీ చైర్మన్ అనిల్ పటేల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంతారావు అనిల్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనిల్ పటేల్ మృతి కుటుంబానికి, సన్నిహితులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు సంతోష్ మేస్త్రి, చౌలవార్ హన్మాండ్లు, అమూల్ తదితరులు పాల్గొని అనిల్ పటేల్‌కు నివాళులర్పించారు.

## బాపూజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం..

- సర్పంచ్ పెరిక నాగేశ్వరావు



ఖమ్మం/ తల్లాడ టౌన్ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తల్లాడలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సంక్షేమం, సమాజ అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పెరిక నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సమానత్వం పెంపొందించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మరెడ్డి,వార్డు మెంబెర్ షేక్ కమల్ పాషా,సీనియర్ జర్నలిస్ట్ మునుకూరు అప్పిరెడ్డి,అర్చకులు మణికంఠ శర్మ,పద్మ శాలి సంగం సభ్యులు పెండెం లక్ష్మి నారాయణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగార్జున, ఉపేంద్ర, యాకోబు బాబు, పంతంగి శ్రీనివాసరావు, పిల్లలమర్రి నరేంద్ర,గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.







- ఐక్యతతోనే శాంతియుత సమాజ నిర్మాణం.
- సేవాభావంతోనే ప్రగతి సాధ్యం.
- గణపతి, గ్యార్మి ఉత్సవాలు, క్రైస్తవ ప్రత్యేక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్ -: : మతసామరస్యానికి ప్రతిఒక్కరూ ప్రతీకగా నిలవాలని, సర్వమతాల సారాంశం మానవత్వమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో ఆదివారం నిర్వహించిన పలు మతపరమైన వేడుకల్లో నగర మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా పలు డివిజన్లలో నిర్వహించిన లడ్డూ వేలంపాట, అన్నదాన కార్యక్రమాల్లో వీరు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 10వ డివిజన్‌లో మిలాద్-ఉన్-నబీ పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన గార్మి వేడుకలకు హాజరయ్యారు. అదేవిధంగా రుద్రంపూర్‌లోని సిఎస్ఐ చర్చిలో గత నాలుగు దశాబ్దాలుగా నిస్వార్థ సేవలందిస్తున్న సీనియర్ దైవ సేవకులను కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని, ఐక్యతతోనే శాంతియుత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. నిస్వార్థంగా దైవ సేవతో పాటు ప్రజలకు సేవలందిస్తున్న పెద్దల త్యాగాలు ఎల్లప్పుడూ ఆదర్శనీయమని ఆయన కొనియాడారు. అనంతరం మూడు కార్యక్రమాల్లోనూ నిర్వాహక కమిటీల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు, ఆయా కమిటీల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో సలిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, బోయిన విజయకుమార్, నవరాత్రి ఉత్సవ కమిటీలు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సీఈసీ జ్ఞానేష్ కుమార్ చర్యలు దుర్మార్గం

- ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేంద్రం.
- స్వతంత్ర వ్యవస్థల పరిరక్షణకు ఉద్యమిస్తాం.
- రాజ్యాంగ విధ్వంసంపై దశలవారి ఆందోళనలకు పూనుకుంటాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్-: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగ విరుద్ధమైన, ఏకపక్ష పోకడలతో భారత ఎన్నికల వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పాల్వంచ పార్టీ కార్యాలయం సీఆర్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధాన ఎన్నికల అధికారితో కుమ్మక్కై ప్రజాస్వామ్య వ్యవస్థల స్వయంప్రతిపత్తిని కాలరాస్తోందని మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘంలో తోటి కమిషనర్ల అభ్యంతరాలను సైతం లెక్కచేయకుండా జ్ఞానేష్ కుమార్ ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడటం బహిర్గతమైందని, ఈ ఉదంతం దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థలను కేంద్రం తమ చెప్పుచేతల్లో పెట్టుకుని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకతను దెబ్బతీసే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పాలకుల అప్రజాస్వామిక, నిరంకుశ పోకడలను ఎండగడుతూ ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రజా ఆందోళనలకు పూనుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సర్ రెడ్డి పుల్లారెడ్డి సలిగంటి శ్రీనివాస్ నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడ్ గణేష్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరస్వామి, భూక్యా దసురు, ఉప్పుశెట్టి రాహుల్, మండల పట్టణ కార్యదర్శులు డి సుధాకర్, కుమారి హనుమంతరావు, బాస శీను, బొప్పిశెట్టి సత్యనారాయణ ఉడత ఐలయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపురంలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 27 : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని మండలంలోని ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోటలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటలోని పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు మూడున్నర శతాబ్దాల క్రితం సర్వాయి పాపన్న పెద్ద పెద్ద బండ రాళ్లతో శత్రు దుర్భేద్యంగా నిర్మించిన కోటకు సంబంధించిన పలు విషయాలపై గ్రామస్థులు అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడివో కావ్య, ఎంపివో మధుసూదన్, సర్పంచ్ శాగ కవిత, ఉప సర్పంచ్ బక్క సరిత,పంచాయతీ కార్యదర్శి ఇల్లందుల సురేందర్ బాబు పాల్గొన్నారు.

## గొర్రెలు మేకల బీమా పథకం చారిత్రాత్మకం

- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.
- ఎమ్మెల్యే విజయ రమణారావు చొరవతోనే పథకం అమలు.
- యాదవ సంఘాల నేతల హర్షం.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్-:

రాష్ట్రంలో గొర్రెలు,మేకల పెంపకందారుల ఆర్థిక భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బీమా పథకం జీవాల కాపరుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం గొర్రెలు,మేకల పెంపకందారులు,యాదవ సంఘాల నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్‌లు మాట్లాడుతూ వ్యాధులు, ప్రమాదాలు,విషాహారం లేదా కుక్కల దాడి వల్ల జీవాలు మృతి చెందితే పెంపకందారులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయేవారని గుర్తుచేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం బీమా సౌకర్యం తీసుకురావడం అభినందనీయమన్నారు. శనివారం కరీంనగర్‌లో లాంఛనంగా ప్రారంభమైన ఈ పథకం కింద ఒక్కో గొర్రె లేదా మేకకు రూ.3వేల బీమా రక్షణ లభిస్తుంది. ఇందుకు సంబంధించి మొత్తం ప్రీమియం రూ.88 కాగా,పెంపకందారుడు కేవలం రూ.13 చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.75లను ప్రభుత్వమే భరించి నిరుపేద కాపరులపై భారం పడకుండా చూసింది. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నష్టపోయిన గొర్రెల కాపరుల సమస్యలను గుర్తించి,వారి తరపున ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక చొరవ తీసుకున్నారని నేతలు కొనియాడారు. ఈ సమస్యను పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, సీఎం ఎ. రేవంత్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి ఒప్పించడంలో ఆయన చూపిన చొరవను యాదవ,కురుమ వర్గాలు ఎప్పటికీ గుర్తుంచుకుంటాయని పేర్కొన్నారు. పథకం అమలులో కృషి చేసిన ఫెడరేషన్ చైర్మన్ సరిత, ఎండీ సుబ్బారాయుడులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం ప్రతి గ్రామంలోని అర్హులైన పెంపకందారులందరికీ సులభంగా అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్స బక్కయ్య,పెగడ రమేష్,తాత రాజు,సామ తిరుపతి,ఉప్పరి శ్రీనివాస్,ఉడుత పర్వతాలు,అట్ల సాగర్,నాగరాజు,సర్పంచులు గోగు రాజయ్య, మాధరవేణి మల్లేష్, ధారవేణి పోషన్న, దాడి చంద్రమౌళి, దాడి రవి, తాత సదానందం, అసరీ రాయమల్లు, నర్రా కుమార్, గట్టయ్య,బొడ్డు చంద్రయ్య, వినోద్, శ్రీనివాస్, రాజేశం, పొలవేని కుమార్, మేకల కుమార్, దాడి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్–:

యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఇంఛార్జి అమీర్ అబ్దుల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో యువజన కాంగ్రెస్ సంస్థాగత కార్యక్రమాలు, మండలాల వారీగా పార్టీ కార్యకలాపాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, రానున్న కార్యక్రమాలపై సమీక్షించారు. యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంతో పాటు, యువత సమస్యలపై చురుకైన పాత్ర పోషించాలని చర్చించారు. ప్రతి గ్రామంలో యువతను సంఘటితం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్ ముదిరాజ్, జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..



ఖమ్మం/తల్లాడ టౌన్ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మారెళ్ళ మల్లికార్జునరావు, పగడాల లచ్చిరెడ్డి, తాళ్ల జోసెఫ్, వేంశెట్టి నాగన్న,రేగళ్ల రామారావు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ కిఘన నివాళులర్పించిన మల్లవరం గ్రామ సర్పంచ్ కటిక కిరణ్ కుమార్



ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిస్వార్థంగా పోరాడి, తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తూ ఎందరో ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అనిమల్లవరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ కొనియాడారు . కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆదివారం తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్న గొప్ప ఆకాంక్షతో బాపూజీ తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేశారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను బలంగా వినిపిస్తూ, రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న లక్ష్యంతో ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తూ ఉద్యమకారులకు స్ఫూర్తిని అందించిన బాపూజీ త్యాగం, నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కటిక కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా అంజయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యం





- **అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు**
- **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 27: స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయం గా అహర్నిషలు అంకిత భావంతో కృషి చేస్తున్నానని. అవినీతికి అస్కారం లేకుండా అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగ తున్నాయని, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలంలోని ఫతేషాపూర్ లో రూ. 2.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు సబ్- స్టేషన్‌ను రూ. 19 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లను, ఇబ్రహీంపూర్ లో రూ. 32 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లను అలాగే లక్ష్మీతండా, రామచంద్రగూడెంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఇబ్రహీంపూర్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత 15–20 ఏళ్లు అవినీతి రాజ్యం ఏలిందని, గత ఎమ్మెల్యే చిల్లర పనులతో నియోజకవర్గ పరువు తీశాడని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై మండిపడ్డాడు. రఘునాథపల్లిమండలంలోనే రూ. 30 కోట్లతో అన్ని గ్రామాలకు, తం డాలకు రోడ్లు, రైతులు లో-వోల్టేజీ సమస్యను అదిగమించడానికి కొత్త సబ్-స్టేషన్లను మంజూరు చేశానని తెలిపారు, ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ ద్వారా ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్ చెరువులను నింపి రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి రెండు పంటలకు సరిపోను సాగు నీరుతో పాటు రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందుబాటులో ఉంచాలన్నదే నా ఏకైక లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంత మంది రాజకీయ కక్షతోనే నాపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విష ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి, వివిధ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆక్రమంగా వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఫండ్ రూ. 1400 కోట్లను తెలంగాణ ఉద్యమకారులకు వంచాలి... స్వయంగా కేసీఆర్ కుమార్తె, కేటీఆర్ చెల్లెలు కల్వకుంట్ల కవితనే బీఆర్ఎస్ కు ఉన్న రూ. 1400 కోట్ల పార్టీ ఫండ్ ఆక్రమంగా వచ్చిందేనని, ఆ డబ్బును తెలంగాణ ఉద్యమకారులకు పంచాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని కడియం శ్రీహరి ఈ సం దర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ కు నిజంగా తెలంగాణ ఉద్యమకారులపై ప్రేమ ఉంటే వెంటనే రూ. 1400 కోట్ల పార్టీ ఫండ్ను ఉద్యమకారులకు పంచి తన నిజాయితీని నిరూపించుకోవాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, కోళ్ల రవి. మేకల నరేందర్, ఇబ్రహీంపూర్, పతేషాపూర్, లక్ష్మీతండా సర్పంచ్లు పోకల శ్రీనివాస్, అక్కెనపల్లి సుజాత, పయ్యావుల రవి, ఎంపిడివో కావ్య, గొట్టం భాస్కర్ రెడ్డి, వీరోజీ, కరుణాకర్ రెడ్డి, కొలిపాక మల్లేష్, పర్శ సిద్దేశ్, రంగోజు ఈశ్వరయ్య, ఎంపివో మధుసూదన్, గొంగళ్ల అబ్రహీం, క్రాంతి కుమార్, గౌసు, హయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.







# నరేంద్ర మహారాజ్ భక్తుల డిండి యాత్రకు ఘన స్వాగతం





- **దొన్నపల్లి నుంచి మహారాష్ట్రలోని రత్నగిరి--నానిజం వరకు పాదయాత్ర**

మద్నూర్ / సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ --కామారెడ్డి):

నరేంద్ర మహారాజ్ భక్తులు దొన్నపల్లి మధ్యం నుంచి మహారాష్ట్రలోని రత్నగిరి--నానేంగాం వరకు చేపట్టిన డిండి యాత్రకు భక్తులు ఘన స్వాగతం పలికారు. నరేంద్ర మహారాజ్ భక్తి సంకీర్తనలతో సాగిన డిండి యాత్రకు దారిపొడవునా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న భక్తులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మనస్ఫూర్తిగా స్వాగతం పలికి, భక్తులతో కలిసి మహారాజ్‌ను దర్శించుకున్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో సాగుతున్న ఈ డిండి యాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుతో పాటు పాటిల్ ముద్దూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెల్లావార్ హన్మాండ్లు కూడా పాల్గొని భక్తులకు స్వాగతం పలికారు. యాత్రలో మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు, నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. దొన్నపల్లి నుంచి ప్రారంభమైన ఈ డిండి యాత్ర రత్నగిరి--నానేంగాం వరకు కొనసాగనుండగా, మార్గమధ్యంలో భక్తులకు స్థానికులు స్వాగతం పలుకుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ని దర్శించుకున్న సత్తుపల్లి నియోజక వర్గ బిసి సెల్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోడూరి వీరకృష్ణ

ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సెల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడూరి వీర కృష్ణ దర్శించుకున్నారుఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. యాదగిరి గుట్ట పై గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఇక్కడ 5రూపాలలో ఉండటం విశేషం అందువల్ల పంచ నరసింహ క్షేత్రం అని కూడా అంటారు. ఈ సందర్భంగా కోడూరి వీరకృష్ణ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండి ఆయురారోగ్యాలతో జీవించాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతుల మొఖం చిరునవ్వులతో వెలగాలని ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు..





## వచ్చే మార్చి కల్లా నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలి...

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- బోనకల్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



ఖమ్మం/ స్టాప్ రిపోర్టర్ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

వచ్చే మార్చి కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి పరిశీలించారు.నిర్మాణాల్లో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఆకాడమిక్



3, 4 బ్లాకుల ఫ్రశీట్, బ్యాక్ వింగ్ లు పూర్తయినట్లు, 1, 2 బ్లాకుల్లో బ్యాక్ వింగ్ పూర్తి అవగా, ఫ్రశీట్ వింగ్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. సీనియర్ హాస్టళ్లు 9 లో 3 హాస్టళ్లు పూర్తవగా, 2 హాస్టళ్ల నిర్మాణం పురోగతిలో ఉండగా, 4 హాస్టళ్ల నిర్మాణాలు బేస్ మెంట్ వరకు జరిగాయని అన్నారు. జూనియర్ 4 హాస్టళ్లకు సంబంధించి నిర్మాణాలు పూర్తయినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణం స్లాబ్ పూర్తయినట్లు, కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణాలు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేసి, మార్చి కల్లా పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతుందని, ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి వద్దు.. నిజామాబాద్ ముద్దు!

- మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో విలీనం చేయాలని ప్రజల డిమాండ్
- ఆగస్టు 24న ప్రజావాణిలో ఫిర్యాదు.
- నివేదిక కోరుతూ అధికారులకు సర్క్యులర్.
- మద్నూర్--నిజామాబాద్ సుమారు 70 కి.మీ.
- సుమారు 110 కి.మీ. అంటూ ప్రజల వివరణ.



మద్నూర్ / సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలాన్ని ప్రస్తుత కామారెడ్డి జిల్లా నుంచి నిజామాబాద్ జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ మద్నూర్ మండల ప్రజలు తమ డిమాండ్‌ను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మస్కల్‌వార్ శివాజీ అప్ప ఆధ్వర్యంలో సుమారు 20 మంది ప్రజలు కలిసి ఆగస్టు 24న మద్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తమ అభ్యర్థనను అధికారులకు సమర్పించారు.

### ప్రస్తుతం మద్నూర్ మండలం కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉంది.

కలెక్టర్ కార్యాలయం నుంచి సర్క్యులర్

ప్రజల నుంచి అందిన వినతిపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందించినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ మేరకు మస్కల్‌వార్ శివాజీకి సర్క్యులర్ కాపీ అందజేయడంతో పాటు, బాన్సువాడ డివిజనల్ అధికారి, మద్నూర్ తహసీల్దార్లకు కూడా కాపీలు పంపినట్లు పేర్కొన్నారు.

ప్రజల కోరిక, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని జిల్లా మార్పిడి అంశంపై నివేదిక కోరినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారుల నుంచి వచ్చే నివేదికపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.

### దూరం.. రాకపోకలే ప్రధాన కారణం

మద్నూర్ నుంచి నిజామాబాద్ వైపు సిర్పూర్, పోతంగల్, కోటగిరి, రుద్రూర్, బోధన్ మీదుగా వెళ్లే మార్గం సుమారు 70 కిలోమీటర్లు ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు మద్నూర్ నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి బిచ్కుంద, బాన్సువాడ, గాంధారి మీదుగా సుమారు 110 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని చెబుతున్నారు.

కామారెడ్డి జిల్లా అధికారిక సమాచారం ప్రకారం మద్నూర్ ప్రాంతం నిజామాబాద్ జిల్లా సరిహద్దుకు సమీపంలో ఉంది. మద్నూర్‌కు సమీప రైల్వే స్టేషన్ బోధన్ అని, కామారెడ్డి జిల్లా కేంద్రం సుమారు 101 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు.

### పరిపాలనా సౌలభ్యం కల్పించాలంటున్న ప్రజలు

జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి రావడం వల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు, వైద్యం, విద్య, ఇతర పరిపాలనా అవసరాల కోసం ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. మద్నూర్ ప్రాంతానికి భౌగోళికంగా, రవాణాపరంగా సమీపంగా ఉన్న ప్రాంతాలతో పరిపాలనా అనుసంధానం ఉండేలా నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చారిత్రకంగా కూడా మద్నూర్ ప్రాంతం నిజామాబాద్ జిల్లాతో పరిపాలనా అనుబంధం కలిగి ఉంది. తెలంగాణ జిల్లా పునర్వ్యవస్థీకరణకు ముందు మద్నూర్, జుక్కల్ తదితర మండలాలు నిజామాబాద్ జిల్లాలో ఉండగా, 2016 జిల్లా పునర్వ్యవస్థీకరణలో కామారెడ్డి జిల్లాలోకి వచ్చాయి. 2016 నాటి పునర్వ్యవస్థీకరణ ముసాయిదాలో మద్నూర్ బాన్సువాడ డివిజన్‌లోని ప్రతిపాదిత కామారెడ్డి జిల్లాలో చూపబడింది.

### ప్రజల కోరికపై అధికారుల నివేదిక కీలకం

మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో విలీనం చేయాలనే డిమాండ్‌పై అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, పరిపాలనా సౌలభ్యం, రవాణా దూరాలు తదితర అంశాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

"ప్రజలకు ఏ జిల్లా కేంద్రం సౌకర్యవంతంగా ఉంటుందో, రాకపోకలకు ఏ మార్గం అనుకూలంగా ఉంటుందో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి" అని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.మద్నూర్ మండల ప్రజల డిమాండ్‌పై ప్రభుత్వం, ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని మస్కల్‌వార్ శివాజీ అప్పతో పాటు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 27( అక్షరం న్యూస్)

స్థానిక లకారం ట్యాంక్ బండ్ ప్రాంగణంలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన యువ స్కూల్, యువ కాలేజ్ పోటీల్లో గెలుపొందిన పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా అటవీ అధికారి బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ, జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు అయినా వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగుండాల ఎకో టూరిజం, లకారం ట్యాంక్ బండ్, ఖమ్మం ఖిల్లా, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, వైరా, పాలేరు లాంటి రిజర్వాయర్లు పర్యాటకులకు ఆహ్లాదం ఇచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు.వేడుకల్లో కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సంగీత విభావరి, న్యూ విజన్ హైస్కూల్ విద్యార్థిని భాగ్య సాన్వి బృందంచే శాస్త్రీయ స్వాగత నృత్యం, జాతీయ నృత్యకారిణి లక్షణ్యచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, టీజీఎస్ డబ్ల్యూడీసీ చెందిన శ్రీకళ అండ్ టీమ్ (10 మంది)చే జానపద మేళవింపు టీజీ డబ్ల్యూఆర్ఎస్ కుసుమంచికి చెందిన చిన్మయి బృందంచే సెమీ క్లాసికల్ డ్యాన్స్, దుర్గచే శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా తిలకించారు. ఈ వేడుకల్లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ..





- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిస్వార్థంగా పోరాడి, తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తూ ఎందరో ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కొనియాడారు . కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళి కృష్ణ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్న గొప్ప ఆకాంక్షతో బాపూజీ తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేశారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను బలంగా వినిపిస్తూ, రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న లక్ష్యంతో ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తూ ఉద్యమకారులకు స్ఫూర్తిని అందించిన బాపూజీ త్యాగం, నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రకళ పేర్కొన్నారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సుధీర్ జిల్లా మెడికల్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ఏడవ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు ముళ్ళపాటి సీతారాములు వేముల రత్నాకర్ ఉయ్యూరు రామకృష్ణ గజ్జల శీను వెంకటకృష్ణ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ ను ప్రారంభించిన. డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం/వైరా సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామంలో డివిఆర్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ ను ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక భవిష్యత్తులో ఎలక్ట్రిక్ స్కూటర్లే ఉంటాయని ఇంధనం కొరతతో రాబోయే కాలంలో వీటిపైన ఆధారపవలసి వస్తుందని ఆమె తెలిపారు. చార్జింగ్ తో నడిచే ఈ స్కూటర్ ల వలన కాలుష్య నివారణకు కూడా నియంత్రించవచ్చని హామీ సందర్భంగా తెలిపారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రకళను షో రూమ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ కౌన్సిలర్లు 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల సుమతి 19వ వార్డు కౌన్సిలర్ చింత నిప్పు సులోచన స్థానికులు డివిఆర్ షోరూం నిర్వాహకులు వెంకటేశ్వర్లు సిపిఎం సిపిఐ నాయకులు బొంతు రాంబాబు భూక్య వీరభద్రం దొండపాటి రమేష్ బత్తుల ఏడుకొండలు చింత నిప్పు చలపతి షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 26 పతకాలు...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ముగిసిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు సత్తా చాటారు. మొత్తం 26 పతకాలు సాధించి జిల్లా పేరు రాష్ట్రస్థాయిలో నిలబెట్టారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ తెలిపారు. ఇందులో 12 బంగారు, 8 రజత, 6 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా పతాక విజేత లను మరియు అథ్లెటిక్స్ కోచ్ లు పి. నాగేందర్, డి. మల్లికార్జున్ రావు, భద్రాచలం కోచ్ జే. గిరి ప్రసాద్ లను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి, జాతీయ కోచ్ ద్రోణచారి అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, జిల్లా క్రీడలు అధికారి మ్. పరంధామ్ రెడ్డి అభినందనలు తెలిపారు. చర్లకు చెందిన ఎం. శ్రీ విద్యా దొర 100 మీటర్ల హర్డిల్స్ లో బంగారు పతకశీ, సక్. ముబీన్ షాట్ పుట్ లో ,బంగారు పతకశీ,కరకగూడెంకు చెందిన తోలేం శ్రీ తేజ 100 మీటర్లు హర్డల్స్ లో బంగారు పతకం సాధించారు. కొత్తగూడెంకు చెందిన సక్. రియాజ్ పాషా షాట్‌పుట్‌లో బంగారు పతకం మరియు డిస్కస్ త్రో లో రజిత పతకం, మధు ప్రియ జావీలిన్ లో బంగారు పతకం, సిహెచ్ . వేదశ్రీ, షాట్ పుట్ లో కాంశ్య పతకం సాధించారు. దుమ్ముగూడెం కు చెందిన సాయి ఆదిత్య 600 మీటర్లు పరుగు పందెం లో బంగారు పతకం,పాల్వంచ కు చెందిన ర్. అభినవ్ నాయక్ హై జంప్ మరియు డెకతలాన్ లో రెండు బంగారం పతకలు, మ్. పవన్, హై జంప్ లో బంగారు పతకం మరియు 400 మీటర్ల ల హర్డల్ లో కాంశ్య పతకం, మ్. దివ్య, లాంగ్ జంప్ లో బంగారు పతకం మరియు 400 మీటర్ పరుగు పందెం లో కాంశ్య పథకం స్. అక్షిత, డిస్కస్ త్రో లో బంగారం పథకం మరియు జావీలిన్ లో రజిత పతకం,సిద్ద వినయ్ హై జంప్ లో రజిత పతకం, బి. పల్లవి హై జంప్ లో రజిత పతకం, బి. సౌమ్య, జావీలిన్ త్రో లో కాంశ్య పతకం, భద్రాచలం కు చెందిన ఎస్కే. అమ్రిన్ షాట్ పుట్ లో బంగారు పతకం మరియు జావెలిన్ త్రో లో రజిత పతకలు సాధించారు. కె. నవ్య, జావీలిన్ త్రో లో రజిత పతకం,బి. పృథ్వీక జావెలిన్ త్రో లో కాంశ్య పతకం, అశ్వారావుపేట కు చెందిన స్. గౌరి డిస్కస్ త్రో లో రజిత పతకం, గోవింద్ కుమార్, షాట్ పుట్ లో కాంశ్య పతకం, ఇల్లేందు కు చెందిన బి. హర్షిని హై జంప్ లో రజిత పథకం గెలుచుకున్నారు.

## ఉల్లాస్ ఎగ్జామినేషన్ సెంటర్, ను పరిశీలించిన... మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

వైరా గవెర్నమెంట్ హై స్కూల్ నందు ఉల్లాస్ ఎగ్జామ్స్ సెంటర్ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు వయోజనులు నిరక్షరాస్యులుగా ఉన్న వారిని అక్షరాస్యులుగా చేయటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అక్షర వికాసం పుస్తకాలను ముద్రించి అందజేశారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ముళ్ళపాటి సీతారాములు వేముల రత్నాకర్ ఉయ్యూరి రామకృష్ణ , మెప్మా టీఎంసీ బండారుపల్లి వెంకటేశ్వర్లు , మెప్మా ఆర్.పి.లు పాల్గొన్నారు.

# పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ...





- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- రూ. 7.90 కోట్లతో పర్యాటక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన..
- గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు..
- గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలి..
- సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం..
- చింతకాని మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం.

ఖమ్మం/చింతకాని, సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ తీసుకురావడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని మండల కేంద్రంలోని చెరువు వద్ద రూ.7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల కల్పన పనులకు, పందిళ్లపల్లి నుండి అనంతసాగర్ మీదుగా చింతకాని జడ్పీ రోడ్డు వరకు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జగన్నాథపురంలో ఖమ్మం--బోనకల్ ఆర్అండ్‌బీ రోడ్డు నుండి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి-- పందిళ్లపల్లి వరకు రూ. 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, చింతకాని పరిధిలోని నరసింహాపురం ఎస్సీ కాలనీలో రూ.18 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి రైల్వే కాలనీ ఆర్ అండ్ బీ రోడ్డు అండర్‌పాస్ వరకు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌళిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా గత 34 నెలలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.60 పైగా విలువైన సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్ల మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి బస్సులు, సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆప్యాయ పలకరింపులు..





- సామాన్యుడిలా బల్లపై కూర్చొని టీ తాగిన డిప్యూటీ సీఎం..
- ముదిగొండ టీ స్టాల్ వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముచ్చట్లు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

?అధికార గర్వం లేని ఆత్మీయత, ప్రజా నాయకుడికి ఉండాల్సిన నిజమైన నిరాడంబరత ముదిగొండ మండల కేంద్రంలో శనివారం ఆవిష్కృతమైంది. మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన హోదాను పక్కనబెట్టి, అత్యంత సాధారణ మానవుడిలా ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజల మధ్యన గడిపారు.

?ముదిగొండ సెంటర్‌లోని 'నీల్ కమల్ టీ స్టాల్' వద్ద కాన్వాయ్‌ను ఆపిన డిప్యూటీ సీఎం, అక్కడ ఉన్న బల్లపై కూర్చొని ప్రశాంతంగా టీ తాగారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా తమ ముందుకు వచ్చి సామాన్యుడిలా టీ తాగుతుండడం చూసి స్థానికులు, ప్రయాణికులు ఆశ్చర్యానందాలకు లోనయ్యారు. ఆయనను చూసేందుకు, మాట్లాడేందుకు జనం పోటీ పడగా, యువత ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ భట్టి విక్రమార్క అందరి మనస్సులను గెలుచుకున్నారు.

### ప్రజా సంక్షేమంపై ప్రత్యక్ష ఆరా

టీ స్టాల్ పరిసరాల్లో ఉన్న మహిళలను ఆప్యాయంగా పలకరించిన డిప్యూటీ సీఎం, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారి బానోతు రాంజీ, కూరగాయల వ్యాపారి నరసమ్మలను పలకరించి, ముదిగొండలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై అభిప్రాయం అడిగారు. "సార్, మునుపటి కంటే ఇప్పుడు రోడ్డు వెడల్పు కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని నరసమ్మ సంతోషం వ్యక్తం చేశారు. కాగా, విస్తరణలో ఇండ్లు కోల్పోయామని కొందరు ఆయన దృష్టికి తేగా, "ఎవరూ ఆందోళన చెందవద్దు, ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున ఇండ్లు ఇస్తాం" అని భరోసా ఇచ్చారు. రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకునే పల్లె నాగభూషణంను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పలకరించి కులవృత్తి, కుటుంబ పోషణ గురించి అడిగారు. దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నానని, ఆర్థిక సహకారం అందిస్తే చిన్న డబ్బా ఏర్పాటు చేసుకుంటానని నాగభూషణం కోరగా... ఆయన కుమారుడు పల్లె సురేష్ పేరిట 'రాజీవ్ యువ వికాసం' కింద రూ. లక్ష వరకు రుణ సహాయం అందిస్తామని మాట ఇచ్చారు.

వెంకటాపురం గ్రామానికి చెందిన ఎంగ్రోటి యశోద అనే నిరుపేద మహిళ ఇద్దరు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో పడుతున్న కష్టాలను వివరించగా, తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం... రాబోయే 'ఇందిరమ్మ ఇండ్ల' జాబితాలో ఆమెకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయాలని అక్కడే ఉన్న సర్పంచ్‌ను ఆదేశించారు.

### అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ

అనంతరం ముదిగొండలో రూపుదిద్దుకుంటున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (జంజ) నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దానితో పాటు పట్టణంలో శరవేగంగా జరుగుతున్న రోడ్డు వెడల్పు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఒకే రోజు నియోజకవర్గ అభివృద్ధి పనులను సమీక్షిస్తూనే, మరోవైపు సామాన్య ప్రజల కష్టాలను ఆలకించి అక్కడికక్కడే పరిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీరుపై ముదిగొండ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



## డీజే ను సీజ్ చేసిన ఎస్సై వెంకటకృష్ణ

ఖమ్మం/ తల్లాడ టౌన్ సెప్టెంబర్ 27 (అక్షరం న్యూస్)

కేశవాపురం గ్రామంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా తల్లాడ పోలీస్ వారి ఆదేశాలను విస్మరించి, టీఎస్ 04 యూసీ 9471 అశోక్ లేయలాండ్ వాహనంపై అధిక శబ్దంతో డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి ఉపయోగిస్తూ, ఫైర్ క్రాకర్స్ ఉపయోగించి ప్రజలకు ఇబ్బంది కలిగించినవెంగండలమాధవరావు , మాతంగి కౌశిక్ , చిన్నం శ్రీకాంత్ , సిందూరి హనుమంతరావు , చావా తిరుమలరావు మరియు వాహన డ్రైవర్ బెజవాడ గోపి అను వారిపై తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి, డీజే సౌండ్ సిస్టమ్‌ను స్వాధీనం చేసుకున్నారు.






## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 29న వినతిపత్రం

- హైదరాబాద్‌లో లేబర్ కమిషనర్‌కు వినతి.
- .భారీ సంఖ్యలో తరలిరావాలని కార్మికులకు పిలుపు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్: కామారెడ్డి, ఎల్లారెడ్డి. మున్సిపల్ భవన నిర్మా ణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని కార్మిక అంజయ్య భవన్‌లో లేబర్ కమిషనర్‌కు వి నతిపత్రం అందజేయనున్నట్లు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ( బిఎన్ ఆర్ కే ఎస్ ) కామారెడ్డి జిల్లా ఇ న్‌చార్జి మహామేస్త్రి మర్లు సాయిబాబు తెలిపారు.బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.55 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు రూ.5,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యం ఏ ర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుడు జీవిం చి ఉన్నంతకాలం లేబర్ కార్డు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ లేబర్ కార్డులను తొలగించి నిజమై న కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరా రు.అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు ని జమైన కార్మికుడినే ఛైర్మన్‌గా నియమించాలని డిమాం డ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీ సుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా, డి విజన్, మండల, పట్టణ, గ్రామ స్థాయిల్లో పనిచేస్తున్న ని జమైన భవన నిర్మాణ కార్మికులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి వినతిపత్రం అందజేసే కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మోసంతో రెడ్ క్రాస్ ఎన్నికల్లో గెలుపు

- సేవ చేయని వారికి పదవులు ఎందుకు.



ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర ఛైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సభ్యుడు డాక్టర్ ఎన్. బాలు.

కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్:కామారెడ్డి జిల్లాలో నిన్నటి శనివారం జరిగిన రె డ్ క్రాస్ ఎన్నికల్లో మోసం చేసి పదవులను పొందడం జ రిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర ఛైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేస్తే సుమారుగా 10 లక్షల రూపాయల రెడ్ క్రాస్ డబ్బులు వృధా అవుతాయని,ఆ డబ్బును సమాజం కో సం ఖర్చు చేయాలనే మంచి ఉద్దేశంతో పదిమంది స భ్యులు నామినేషన్లను ఉపసంహరించడం జరిగిందని అన్నారు.చైర్మన్ గా అవకాశం కల్పించమని ముక్కెర సంజీవరెడ్డి (పిట్లం) అభ్యర్థించడంతో ఏకగ్రీవం కావడాని కి అవకాశం ఇస్తే,వైస్ చైర్మన్ పదవికి అవకాశం ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేసి, అందుబాటులో ఉండని వ్యక్తులకు,ప్రభుత్వ ఉద్యోగులకు, స్థానికేతరులకు రెడ్ క్రాస్ జిల్లాపదవులు ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఒక్కసారైనా రక్తదానం చేయని వారు,రక్తదానం చేయడానికి అర్హత లేని వారు,ఆపదలో ఉన్నవారికి సహాయం చేయని వారికి పదవులు ఎందు కు కట్టబెట్టారని ప్రశ్నించారు. కేవలం డబ్బున్న వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నవారికి సేవ చేయని వారికి ఉ న్నత పదవులు ఇచ్చి సమాజానికి అన్యాయం చేయడం జరిగిందని అన్నారు.పని చేయని వారికి పదవులు కట్ట పెట్టడం ద్వారా సమాజానికి తప్పుడు సందేశాన్ని ఇవ్వ డం జరిగిందని అన్నారు.రెడ్ క్రాస్ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ అని సమాజానికి నిరంతరం అందుబాటులో ఉం డే వ్యక్తులు,ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందజేసే వ్య క్తులు ఉంటే సంస్థకు ఉన్న గౌరవం పెరుగుతుందే తప్ప పదవులు పొంది ఏ రోజు కూడా సహాయం చేయకుండా ఉండే వారికి పదవుల వలన ఎలాంటి ఉపయోగం ఉం డదని అన్నారు.పదవులు ఉన్న లేకున్నా తలసేమియా చిన్నారుల కోసం,ఆపదలో ఉన్న వారి కోసం సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కృషి చేస్తానని అన్నారు.తాను ఇప్పటివరకు వ్యక్తిగతంగా 84 సార్లు రక్తదానం చేయడ మే కాకుండా తలసేమియా బాధిత చిన్నారులకు 5 వేల యూనిట్ల రక్తాన్ని, రాష్ట్రవ్యాప్తంగా వందలాది రక్తదాన శి బిరాలను, ఆపదలో ఉన్న వారికి నిరంతరం రక్తదాన కా ర్యక్రమాలను నిర్వహిస్తున్న నాకు కాకుండా జిల్లా కేంద్రం లో అందుబాటులో ఉండని ప్రభుత్వ ఉద్యోగులకు వైస్ చైర్మన్,ట్రెజరర్ పోస్టులు ఇవ్వడం వలన ప్రజలకు ఏ విధంగా న్యాయం జరగదని అన్నారు.

## డ్రైవర్ ను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన నలుగు రి అరెస్ట్ : కేసు నమోదు

- ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ: ఎన్.రాజు.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్: వడ్ల లోడుతో వెళ్తున్న లారీని అడ్డుకొని డ్రైవర్ ను బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసిన ఘటన ఎల్లారె డ్డి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎన్ రా జు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద శంకరంపేట్ మండ లం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సకినాల సురేందర్ వడ్ల వ్యాపారి, తన వద్ద నిలువ ఉన్న వడ్లను ఆంధ్రప్రదే శ్‌లోని సాయిరాం రైస్ ఇండస్ట్రీస్‌కు శనివారం రాత్రి లా రీలో తరలిస్తున్నాడు.సుమారు రాత్రి 9:30 గంటల స మయంలో మల్లాయిపల్లి గ్రామ సమీపంలో బాన్సువాడ కు చెందిన నలుగురు వ్యక్తులు ఎండి అబ్దుల్ మోసిన్, గాండ్ల సుధీర్, ఎడ్ల మహేష్ కుమార్, బుడ్డి ఆనంద్ కా రులో వచ్చి లారీని అడ్డుకున్నారు. డ్రైవర్ ను బెదిరించి 1 లక్ష20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. డబ్బులు ఇవ్వని ఎడల లారీ డ్రైవర్ ను చంపేస్తా మని బెదిరించారు. ఇట్టి విషయమై లారీ యజమాని స కినాల సురేందర్ లారీ డ్రైవర్ ను బెదిరించి డబ్బులు డి మాండ్ చేసినట్లు నలుగురు వ్యక్తులపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.లారీ యజమాని ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు, స్ఫూర్తి చిరస్మరణీయం: జిల్లా కలెక్టర్ అంకిత్

- తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్ -:

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించారని, ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆదివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1969లో జరిగిన తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం దీక్ష చేపట్టడంతో పాటు తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకుని ఉద్యమానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన జీవితాంతం కృషి చేశారని తెలిపారు.సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన ఆస్తులను సైతం దానం చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆయన చూపిన సేవా, త్యాగ మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.విజయలక్ష్మి , వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, బీసీ సంఘ నాయకులు చిప్పా శ్రీనివాస్, ఇమ్మడి ఉదయ్ కుమార్, మోత్కూరి ధర్మారావు, బి సత్యనారాయణ, గమలాపురం సత్యనారాయణ, కొదుమూరు సత్యనారాయణ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో 24 గంటలూ అందుబాటులో కంట్రోల్ రూమ్ : జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్ -:

జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ మరో ఐదు రోజుల పాటు వర్ష హెచ్చరికలు జారీ చేసినందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.వర్షాలు, వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఐడీఓసీలో 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఐడీఓసీలోని జి--19 గదిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08744-241950 నంబర్‌తో 24ఙ7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధులకు నియమించి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారాన్ని వెంటనే సంబంధిత అధికారులకు చేరవేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి ఫోన్ కాల్‌ను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్యకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖ అధికారులకు వెంటనే తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాలు, వరదల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు వర్షాలు, వరదలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో 08744-241950 కంట్రోల్ రూమ్ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/ సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్ -:

సెప్టెంబర్ 28 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్షలు

- - 24 కేంద్రాలలో 650 మంది మహిళల హాజరు.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, మెప్మా ఆధ్వర్యంలో మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణ లో ఆదివారం ఉల్లాస్ పరీక్షలను నిర్వహించారు. నిరక్ష రాస్యులైన స్వయం సహాయక సంఘాల సభ్యులను అ క్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో, కేంద్ర ప్రభుత్వం చేప ట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ పరీక్షలను నిర్వహించి నట్లు అధికారులు తెలిపారు. చదువుకునే అవకాశం కో ల్పోయిన వయోజనులకు చదవడం, రాయడం, ప్రాథ మిక గణితం పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్ర భుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని వారు తెలిపారు. ఆదివారం ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంతో పా టు మండల కేంద్రంలోని 24 గ్రామాల లోని సెంటర్లలో ని ర్వహించిన పరీక్షలకు 650 మంది మహిళలు హాజరైన ట్లు వారు తెలిపారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని ప రీక్ష కేంద్రంలో 62 మంది హాజరైనట్లు మెప్మా ఆర్ పిసోనీ తెలిపారు,రేఖ, అమృత ఇన్విజిలేటర్లుగా పరీక్షల నిర్వ హణ బాధ్యతలు చేపట్టారు. మండల కేంద్రంలోని ఆజా మాబాద్, తిమ్మారెడ్డి పరీక్ష కేంద్రాలను డిపిఎం శ్రీనివాస్ జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ శుభం సందర్శించారు.

## కుటుంబ కలహాలతో మనస్తాపం.. వ్యక్తి ఆత్మహత్య

- భార్యతో గొడవ అనంతరం విషాద ఘటన
- తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు.. దర్యాప్తు



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 27 / అక్షరం న్యూస్ :కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అశ్వారావుపేటలో చోటుచేసుకుంది. మాదిగ మోడల్ కాలనీకి చెందిన తగరం వెంకటేశ్వరరావు (35), సిద్దయ్య కుమారుడు, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబ బాధ్యతలను పట్టించుకోవడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో అతని భార్య స్వర్ణలత పుట్టింటికి వెళ్లిపోయింది. వీరికి ఇద్దరు కుమారులు ఉండగా, వారు హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు.

### పిల్లలను చూసి తిరిగి వస్తుండగా..

ఆదివారం ఉదయం వెంకటేశ్వరరావు, అతని భార్య స్వర్ణలత కలిసి హాస్టల్‌లో ఉన్న తమ కుమారులను చూసేందుకు వెళ్లారు. పిల్లలను చూసి తిరిగి వస్తున్న సమయంలో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగినట్లు సమాచారం. దీంతో స్వర్ణలత తన పుట్టింటికి వెళ్లిపోయింది.

### మనస్తాపంతో విషాద నిర్ణయం..

భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన వెంకటేశ్వరరావు తన ఇంటికి వెళ్లి తలుపు వేసుకున్నాడు. అనంతరం సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి తండ్రి తగరం సిద్దయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ భవనం నిర్మించాలి




జనగామజిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 27: మండల కేంద్రంలోని పాత ప్రభుత్వ హాస్టల్ ఖాళీ స్థలంలో ఎస్సీ బాలికల హాస్టల్ భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పాత ప్రభుత్వ హాస్టల్ ఖాళీ స్థలంను ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాత హాస్టల్ భవనం కూలివడంతో ఖాళీగా ఉన్న స్థలంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడానికి కొందరు పూనుకోవడం అంటే.. వందల మంది దళిత బాలికలకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెట్రోల్ బంకు ప్రతిపాదనను రద్దు చేసి, ఇదే స్థలంలో ఎస్సీ బాలికల వసతి గృహం నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహం అద్దె భవనంలో కొనసాగుతుందని, అద్దె భవనంలో సరైన వసతులు లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకొని ఎస్సీ బాలికల హాస్టల్ కు శాశ్వత సొంత భవనం నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని, అలాగే మండల ప్రజల చిరకాల కోరికయిన మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులతో పాటు ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కదారి మానస, వంశీ తేజ, రాకేష్, అజిత్ పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రజా అవగాహన సిరీస్

- మీ ప్రతినిధి-మీ హక్కు: బాధ్యత ఎవరిది
- ఎపిసోడ్ -- 2। ఎం ఎల్ ఏ ఏం చేయగలరు? ఏం చేయలేరు
- రాష్ట్ర శాసనసభ సభ్యుడి బాధ్యతలు, అధికారాలు, రాజ్యాంగ పరిమితులు.
- రచన: కె. ఎం. ఇఫ్తేఖార్ ఉద్దీన్
- ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్! రచయిత: ఎడిటర్ ఇన్ చీఫ్ ఐ ఫ్యాక్ట్ న్యూస్.

సాధారణంగా ప్రజల్లో ఒక అభిప్రాయం ఉంటుంది. తమ నియోజకవర్గంలో రోడ్డు నుంచి డ్రైనేజీ వరకు, పాఠశాల నుంచి ఆసుపత్రి వరకు, పోలీస్ సమస్య నుంచి ప్రభు త్వ పథకం వరకు ప్రతి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదేనని చాలామంది భావిస్తారు. అయి తే భారత రాజ్యాంగ వ్యవస్థలో ఎంఎల్ఏ పాత్రను అర్థం చేసుకోవాలంటే ఆయన/ఆమె ప్రజాప్రతినిధి మాత్రమే కాకుండా రాష్ట్ర శాసనసభలో భాగమైన చట్టసభ్యుడు అనే విషయాన్ని ముందుగా గుర్తించాలి.ఎంఎల్ఏ యొ క్క ప్రధాన రాజ్యాంగపరమైన బాధ్యతలు చట్టాల రూప కల్పనలో పాల్గొనడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రజా స మస్యలను శాసనసభలో ప్రస్తావించడం, బడ్జెట్ మరి యు ప్రజా వ్యయానికి సంబంధించిన శాసన ప్రక్రియలో పాల్గొనడం, అలాగే ప్రభుత్వ జవాబుదారీతనాన్ని ప్రజా స్వామ్య పద్ధతుల్లో నిర్ధారించడంలో భాగస్వామ్యం కా వడం.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 168 రాష్ట్ర శాస నసభల ఏర్పాటుకు సంబంధించినది. ఆర్టికల్ 170 రా ష్ట్ర శాసనసభ కూర్పును వివరిస్తుంది. రాష్ట్రం, కేంద్రం చట్టాలు చేసే అంశాల అధికార పరిధిని ఆర్టికల్స్ 245, 246 మరియు ఏడవ షెడ్యూల్ నిర్దేశిస్తాయి.

### చట్టాల రూపకల్పనలో ఎంఎల్ఏ పాత్ర.

రాష్ట్ర పరిధిలోని అంశాలకు సంబంధించిన చట్టాల రూపకల్పన, సవరణలు, చర్చలు మరియు శాసన ప్రక్రియ లోఎంఎల్ ఏ లు పాల్గొంటారు.ఏ అంశంపై రాష్ట్రం చ ట్టం చేయగలదు, ఏ అంశం కేంద్ర పరిధిలో ఉంటుంది, ఏ అంశంపై కేంద్రం-రాష్ట్రం రెండూ చట్టాలు చేయగలవు అ నే విషయాలు రాజ్యాంగంలోని చట్టపరమైన విభజన ద్వారా నిర్ణయించబడతాయి.అందువల్ల ఎంఎల్ఏ పా త్రను కేవలం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చే యించడం వరకే పరిమితం చేయడం ఆయన/ఆమె అ సలు శాసనపరమైన బాధ్యతలను పూర్తిగా ప్రతిబిం బించదు.

### ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే హక్కు.

తన నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమ స్యలను ఎంఎల్ఏ శాసనసభలో ప్రస్తావించవచ్చు. ప్రభు త్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ ఆసు పత్రుల్లో సేవలు,రాష్ట్ర రహదారులు,సాగునీరు,విద్యుత్, సంక్షేమ పథకాలు, ప్రజా సేవల్లో లోపాలు వంటి అంశాల ను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లవచ్చు.అయితే ఇ క్కడ ఒక ముఖ్యమైన విషయం ఉంది. సమస్యను శాస నసభలో ప్రస్తావించే అధికారం ఉండటం, ఆ సమస్యపై నేరుగా పరిపాలనా ఆదేశాలు జారీ చేసే అధికారం ఉం డటం ఒకటే కాదు.ఒక నిర్దిష్ట సేవ లేదా ప్రభుత్వ కార్యక్ర మానికి అసలు పరిపాలనా బాధ్యత ఏ శాఖకు లేదా చ ట్టబద్ధ సంస్థకు ఉందో ముందుగా తెలుసుకోవాలి.

### ప్రభుత్వాన్ని ప్రశ్నించే బాధ్యత.

శాసనసభలో ప్రశ్నలు, చర్చలు మరియు ఇతర పార్ల మెంటరీ విధానాల ద్వారా ఎంఎల్ఏ ప్రభుత్వం నుంచి సమాచారం, వివరణ మరియు సమాధానాలు కోరవ చ్చు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యను ప్రభుత్వం దృ ష్టికి తీసుకెళ్లడం, సంబంధిత శాఖ పనితీరుపై ప్రశ్నించ డం, ఇచ్చిన హామీల అమలుపై వివరాలు కోరడం వంటి చర్యలు ఎమ్ ఎల్ ఏ శాసనపరమైన పాత్రలో ముఖ్య మైనవి.బడ్జెట్, ప్రజా ధనం మరియు ఎంఎల్ఏరాష్ట్ర బ డ్జెట్, ప్రభుత్వ వ్యయం, ప్రజా ధన వినియోగానికి సం బంధించిన శాసన ప్రక్రియలో కూడా ఎమ్ ఎల్ ఏలు పా ల్గొంటారు. ప్రభుత్వ ఆదాయం, వ్యయం, వివిధ శాఖల కు కేటాయింపులు వంటి అంశాలపై శాసనసభ చర్చలు మరియు నిర్ణయ ప్రక్రియలో సభ్యులకు పాత్ర ఉంటుం ది.అందువల్ల "ఎంఎల్ఏఅంటే మా నియోజకవర్గానికి ప నులు చేయించే వ్యక్తి" అనే ఒక్క కోణంలో ప్రజాప్రతినిధి పాత్రను చూడటం సరైన అవగాహన కాదు.

### ఎంఎల్ఏ ప్రతి అధికారికి ఆదేశాలు ఇవ్వగలరా?

సాధారణంగా కాదు.

ఎంఎల్ఏ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి అయిన ప్పటికీ, కేవలం ఎంఎల్ఏ పదవిలో ఉన్నారనే కారణం తో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషన ర్ లేదా ఇతర ప్రభుత్వ అధికారుల పరిపాలనా పైఅధి కారిగా మారరు.ఉదాహరణకు, ఒక పోలీస్ కేసులో ఎం ఎల్ఏ బాధితుల సమస్యను సంబంధిత అధికారుల దృ ష్టికి తీసుకెళ్లవచ్చు. కేసు పరిస్థితిని తెలుసుకోవచ్చు, ప్ర జా సమస్యను ప్రభుత్వం ముందు ప్రస్తావించవచ్చు. కా నీ చట్టబద్ధ ప్రక్రియను పక్కనపెట్టి ఎవరినైనా అరెస్ట్ చే యాలని, ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని లేదా దర్యా ప్తును నిర్దిష్టంగా నిర్వహించాలని ఆదేశించడంఎంఎల్ఏ యొక్క సాధారణ శాసనపరమైన అధికారంలో భాగం కాదు.

### అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే పాత్ర ఏమిటి?

ఎంఎల్ఏ నియోజకవర్గంలోని అభివృద్ధి అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చు. రోడ్లు, పాఠశాలలు, ఆ సుపత్రులు, సాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించినపనులకోసం ప్రభుత్వాన్ని కోరవచ్చు.మం జూరైన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఫాలోఅప్ చేయవచ్చు.కానీ ఒక అభివృద్ధి పని చట్టబ ద్ధంగా అమలులోకి రావడానికి నిధుల కేటాయింపు, అ డ్మినిస్ట్రేటివ్ సాంక్షన్, టెక్నికల్ సాంక్షన్, టెండర్, వర్క్ ఆ ర్డర్ ఎక్స్క్యూషన్ వంటి వివిధ దశలు ఉండవచ్చు. ఇ వన్నీ సంబంధిత చట్టాలు, బడ్జెట్ నిబంధనలు, శాఖాప రమైన విధానాలకు అనుగుణంగా జరగాలి.అందువల్ల "ఎంఎల్ఏ పని మంజూరు చేశారు" అనే రాజకీయ లే దా సామాజిక వాడుకలోని మాటను, "సంబంధిత కా న్పిటెంట్ అథారిటీ చట్టబద్ధంగా పనిని మంజూరు చే సింది" అనే పరిపాలనా అర్థంతో సమానంగా చూడకూ డదు.

ప్రజలు ఎంఎల్ఏ ను ఎప్పుడు సంప్రదించాలి?

సమస్య రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వ శాఖకు సంబంధించినదైతే ఎంఎల్ఏ ద్వారా సమస్యను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లడం, శాసనసభలో ప్రస్తావించేందు కు కోరడం, సంబంధిత అధికారులతో ఫాలోఅప్ చేయ డం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదాహరణకు: ప్రభు త్వ ఆసుపత్రి సమస్య ? సంబంధిత హెల్త్ డిపార్ట్మెం ట్ఎంఎల్ఏ రాష్ట్ర రహదారి సమస్య ? సంబంధిత రోడ్డు మరియు భ వనాల శాఖ ంఎంఎల్ఏ

సాగునీటి సమస్య ? సంబంధిత ఇరిగేషన్ శాఖం ఎంఎల్ఏ

అయితే ప్రతి సందర్భంలోనూ ముందుగా "ఈ సేవకు లే దా సమస్యకు చట్టబద్ధమైన/పరిపాలనా బాధ్యత ఎవ రిది?" అనే విషయాన్ని గుర్తించడం అవసరం.ప్రజలకు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయంఎంఎల్ఏ ప్ర జల ప్రతినిధి. ఆయన/ఆమె చట్టాల రూపకల్పనలో పా ల్గొంటారు, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు, ప్రజా సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తారు, బడ్జెట్ మరియు ప్రజా వ్య యానికి సంబంధించిన శాసన ప్రక్రియలో భాగస్వామ్యం అవుతారు.అయితే ఎమ్మెల్యే ప్రతి ప్రభుత్వ శాఖకు పరి పాలనా అధిపతి కాదు. ఒక సమస్యను సరైన అధికా రికి చేరవేయడం, సంబంధిత శాఖను గుర్తించడం, ప్రజా ప్రతినిధి ద్వారా చట్టబద్ధమైన ఫాలోఅప్ చేయించడం---ఇవే ప్రజాస్వామ్య వ్యవస్థను సమర్థంగా ఉపయోగించు కునే మార్గాలు.ప్రజలకు తమహక్కులు మాత్రమే కాదు, ప్రతి సంస్థకు ఉన్న అధికార పరిధి కూడా తెలిసినప్పుడే ప్రజాస్వామ్య జవాబుదారీతనం బలపడుతుంది.

హవాలాలు /

1. భారత రాజ్యాంగం ఆర్టికల్ 168,
2. భారత రాజ్యాంగం ఆర్టికల్ 170,
3. భారత రాజ్యాంగం ఆర్టికల్ 245, 246,
4. భారత రాజ్యాంగం ఏడవ షెడ్యూల్,
5. భారత రాజ్యాంగం ఆర్టికల్ 194



రచన కె.ఎం. ఇఫ్తేఖారుద్దీన్. ఇన్వెస్టిగేటివ్ జర్న లిస్ట్, రచయిత, ఎడిటర్ ఇన్ చీఫ్: ఐ ఫ్యాక్ట్ న్యూస్.

# ముల్కనూర్ సహకార సంఘానికి 70 ఏళ్ల ఘన చరిత్ర

- రైతు సంక్షేమమే లక్ష్యంగా సేవలు.. నేడు 70వ వార్షిక సభకు ముస్తాబు..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/సెప్టెంబరు 27/ అక్షరం న్యూస్:

రైతుల ఆర్థికాభివృద్ధి గ్రామీణ ప్రాంతాల సంక్షేమమే ధ్యేయంగా ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఏడు దశాబ్దాలుగా సేవలందిస్తోంది. రైతుల కష్టాలను తీర్చాలనే సంకల్పంతో ప్రారంభమైన ఈ సహకార సంఘం నేడు వేలాది మంది రైతులకు అండగా నిలుస్తూ కోట్ల రూపాయల ఆస్తులు వ్యాపార లావాదేవీలతో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. సుమారు ఏడు వేల మంది రైతులకు సేవలందిస్తున్న ఈ సంఘం ఆస్తుల విలువ కోట్లకు చేరుకోవడం దాని ప్రస్థానానికి నిదర్శనంగా నిలుస్తోంది.



### కరవు కష్టాల నుంచి సహకార బాటలోకి..

సుమారు ఏడు దశాబ్దాల క్రితం ముల్కనూర్ ప్రాంతంలో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉండేవి. కరవు కాటకాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వ్యవసాయం చేసేందుకు పెట్టుబడి లేకపోవడంతో వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సి వచ్చేది. పంట చేతికొచ్చినా గిట్టుబాటు ధర లభించక రైతులు ఆర్థికంగా నష్టపోయేవారు. అప్పులకు వడ్డీలు చెల్లించలేక అనేక కుటుంబాలు ఇబ్బందులు పడేవి. ఈ పరిస్థితుల నుంచి రైతులను బయటపడేయాలన్న ఆలోచనతో కొందరు రైతులు ఏకమయ్యారు.

విశ్వనాథరెడ్డి, భూపతి కృష్ణమూర్తి, పడాల చంద్రయ్య తదితరుల నేతృత్వంలో మరో 373 మంది రైతులు కలిసి రూ.2,500తో సహకార సంఘానికి పునాది వేశారు. 1956 జూలైలో ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం ఏర్పాటైంది. అప్పట్లో రైతులు చేసిన ఆ చిన్న పొదుపు నేడు భారీ సహకార వ్యవస్థగా రూపుదిద్దుకుని వేలాది మంది రైతులకు ఆర్థిక చేయూతనిస్తోంది.

### రైతు ప్రయోజనాలే ప్రాధాన్యం...

సహకార స్ఫూర్తితో ఏర్పడిన ముల్కనూర్ సహకార సంఘం రైతుల అవసరాలకు అనుగుణంగా తన సేవలను విస్తరిస్తూ వచ్చింది. వ్యవసాయ అవసరాల కోసం రుణాలు అందించడం రైతులకు అవసరమైన సహకార సేవలను అందుబాటులోకి తీసుకురావడం పంటల మార్కెటింగ్కు తోడ్పాటు అందించడం వంటి కార్యక్రమాలను చేపడుతోంది. రైతులు తమ పంటలను మార్కెట్ చేసుకోవడంలో వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో సంఘం కీలకంగా వ్యవహరిస్తోంది.

కాలానుగుణంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులకు అవసరమైన సేవలను అందించేందుకు సంఘం తన కార్యకలాపాలను విస్తరిస్తూ ముందుకు సాగుతోంది. దీంతో ముల్కనూర్ సహకార సంఘం కేవలం రుణాలు అందించే సంస్థగానే కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే సహకార వ్యవస్థగా ఎదిగింది.

ఏడు దశాబ్దాల ప్రస్థానానికి గుర్తుగా వార్షిక సభ..

ముల్కనూర్ సహకార సంఘం 70వ వార్షిక సభను సోమవారం (28న) సంఘం ఆవరణలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక సభలో సంఘం ఏడు దశాబ్దాల ప్రస్థానం గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, రైతులకు అందించిన సేవలు, సంఘం ఆర్థిక పరిస్థితి తదితర అంశాలపై చర్చించనున్నారు. భవిష్యత్లో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపైనా సభ్యులతో చర్చించనున్నారు.

### సమిష్టి కృషితో సుదీర్ఘ ప్రస్థానం..

ముల్కనూర్ సహకార సంఘం ఏడు దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగడం వెనుక రైతులు, సభ్యులు, పాలకవర్గాలు, ఉద్యోగుల సమిష్టి కృషి ఉందని సంఘం అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కాలానుగుణంగా అనేక మార్పులు వచ్చినప్పటికీ రైతుల అవసరాలకు అనుగుణంగా సంఘం తన సేవలను విస్తరిస్తూ ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్లోనూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

### నేటి తరానికి స్ఫూర్తిగా..

ముల్కనూర్ సహకార సంఘం ప్రస్థానం కేవలం ఓ సంస్థ విజయగాథ మాత్రమే కాదని, రైతులు ఐక్యంగా పనిచేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎంతగా బలోపేతం చేయవచ్చో చాటిచెప్పే ఉదాహరణగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. నాడు రూ.రెండు వేల

ఐదొందల రూపాయల

తో ప్రారంభమైన సహకార ప్రస్థానం నేడు వేలాది మంది రైతులకు అండగా నిలిచే స్థాయికి చేరుకోవడం వెనుక దశాబ్దాల పాటు సాగిన సమిష్టి కృషి ఉంది. 70 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ నిర్వహిస్తున్న వార్షిక సభకు రైతులు, సంఘ సభ్యులు, సహకార రంగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మంగాపురం సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు
- ఉప సర్పంచ్ గుజ్జులపూడి చింటూ
- దోమల నివారణకు బ్లీచింగ్...



ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడమే మా ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు ఉపసర్పంచ్ గుజ్జలపూడి చింటూ అన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సీజన్ వ్యాధులు వృద్ధి చెందే పరిస్థితి ఉందని ముందస్తు చర్యల్లో భాగంగా తల్లాడ మండల పరిధిలోని మంగాపురం గ్రామ సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు ఉపసర్పంచ్ గుజ్జలపూడి

### చింటూ ఆధ్వర్యంలో ప్రతి వార్డ్ లో

గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ చెల్లించారు. అదేవిధంగా కురుస్తున్న వర్షాలతో విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయా లేవని సిబ్బందితో పరిశీలించి నూతన బల్బులు ఏర్పాటు చేశారు. సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీలో వేయకుండా సహకరించాలని కోరారు. వర్షాకాలంలో వార్డులో చెత్తాచెదారం లేకుండా చూడాలని తడి చెత్త పొడి చెత్త ను గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో పడివేయాలని వారు సూచించారు. సీజన వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609